TIMES OF VARTHA (13-06-2025)madkma_nelgiri main pages (13-02).qxd 6/13/2025 6:13 AM Page 1


# టైమ్స్ ఆఫ్ వార్త

తెలుగు దినపత్రిక

ఎడిటర్ : మంజుల దాసు

తెలంగాణ శుక్రవారం, 13 - జూన్ - 2025 సంపుటి : 16 సంచిక : 320 పేజీలు 08 వెల : 6/-


# గగన విషాదం...

- అహ్మదాబాద్‌లో కూలిన ఎయిర్ ఇండియా విమానం
- టేకాఫ్ అయిన కొద్దిసేపటికే ప్రమాదం
- 242 మంది దుర్మరణం
- మృతుల్లో 230 మంది ప్రయాణికులు, 12 మంది సిబ్బంది
- బ్రిటన్ వెళుతుండగా దుర్ఘటన
- గుజరాత్ మాజీ ముఖ్యమంత్రి విజయ్ రూపానీ కన్నుమూత
- ప్రముఖుల దిగ్భ్రాంతి
- కొనసాగుతున్న సహాయ కార్యక్రమాలు



**అహ్మదాబాద్:** గుజరాత్‌లో మాటలకందని పెను విషాదం చోటుచేసుకుంది. ఎయిర్ ఇండియాకు చెందిన బోయింగ్ విమానం గురువారం అహ్మదాబాద్‌లోని సర్దార్ వల్లభాయి పటేల్ అంతర్జాతీయ విమానాశ్రయం వెలుపల నివాస ప్రాంతాలపై కుప్పకూలింది. బయలుదేరిన తొమ్మిది నిమిషాలకే విమానం మంటల్లో చిక్కుకొని కూలడంతో నగరమంతా దట్టమైన నల్లని పొగ వ్యాపించింది. లండన్ బయలుదేరిన ఈ విమానంలో 230 మంది ప్రయాణికులు, 12 మంది సిబ్బంది ఉన్నారు. వీరిలో ఎంతమంది చనిపోయారన్నది ఇంకా స్పష్టంగా తెలియనప్పటికీ భారీగానే ప్రాణనష్టం జరిగి ఉంటుందని అంచనా. అయితే ప్రమాదంలో ఎవరూ బతికి బట్టకట్టే అవకాశం లేదని, ప్రయాణికులందరూ మరణించారని పోలీసులు ధృవీకరించారు. క్షతగాత్రులకు వివిధ ఆస్పత్రులలో చికిత్స అందిస్తున్నారు. విమాన ప్రయాణికులలో గుజరాత్ మాజీ ముఖ్యమంత్రి విజరు రూపానీ కూడా ఉన్నారని తెలుస్తోంది. అహ్మదాబాద్ విమానాశ్రయం నుంచి మధ్యాహ్నం 1.38 గంటలకు బయలుదేరిన బోయింగ్ 787-8 డ్రీమ్‌లైనర్ ట్విన్ జెట్ కొద్దిసేపటికే మేఘనీనగర్ ఘోడాసర్ ప్రాంతంలోని బీజీ వైద్య కళాశాల వసతిగృహంపై కూలిపోయింది. ప్రమాదంలో అనేక మంది వైద్య విద్యార్థులు కూడా ప్రాణాలు కోల్పోయారని తెలుస్తోంది. భోజన సమయం కావడంతో పలువురు విద్యార్థులు హాస్టల్‌లోనే ఉన్నారు. విమానంలో 169 మంది భారతీయులు, 53 మంది బ్రిటన్ జాతీయులు, ఏడుగురు పోర్చుగీసు వారు, ఒక కెనడా పౌరుడు ఉన్నారు. ప్రమాద వార్త తెలిసిన వెంటనే ఎన్డీఆర్ఎఫ్ సిబ్బంది రంగంలోకి దిగి సహాయ కార్యక్రమాలు చేపట్టారు. స్థానిక అగ్నిమాపక, ఎమర్జెన్సీ సిబ్బంది కూడా సంఘటనా స్థలానికి చేరుకొని సహాయ కార్యక్రమాలలో భాగస్వా ముల య్యారు. విమాన ప్రయాణికుల సమాచారం కోసం హెల్ప్‌లైన్లను ఏర్పాటు చేశారు. ప్రధాని నరేంద్ర మోడీ ఎప్పటికప్పుడు అధికారులు, మంత్రులను సంప్రదిస్తూ పరిస్థితిని సమీక్షిస్తున్నారు. ఈ ఘటనపై రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ప్రధాని నరేంద్ర మోడీ, వివిధ రాష్ట్రాల ముఖ్యమంత్రులు, పలువురు నేతలు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ప్రమాద సమయంలో పైలెట్ సుమిత్ సభర్వాల్, కో-పైలట్ క్లైవ్ కుందర్ డ్యూటీలో ఉన్నారు. వీరిద్దరూ అనుభవజ్ఞులే. సభర్వాల్‌కు 8,200 గంటలు, కుందర్‌కు 1,100 గంటలు విమానాలను నడిపిన అనుభవం ఉంది. పోలీస్ కంట్రోల్ రూమ్ అందించిన సమాచారం ప్రకారం ఎయిర్ ఇండియాకు చెందిన ఏ1-171 విమానం లండన్‌లోని గట్విక్ వెళుతుండగా ప్రమాదం జరిగింది. ఆ వెంటనే విమాన సిబ్బందిని సంప్రదించేందుకు ఎయిర్ ట్రాఫిక్ కంట్రోల్ (ఏటీసీ) ప్రయత్నించినప్పటికీ ఫలితం లేకపోయింది.

మిగతా 6లో..



# అప్రమత్తంగా ఉండాలి

**వరద నిర్వహణకు హైదరాబాద్ తరహాలోనే జిల్లాల్లో ఏర్పాట్లు**

**నష్టం జరగకముందే స్పందించాలి : మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి**

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :
భారీ వర్షాల నేపథ్యంలో గోదావరి, కృష్ణా నదుల పరివాహక ప్రాంతాల్లో వీలైనంత మేరకు ప్రాణ, ఆస్థి, ఆర్థిక నష్టం జరుగకుండా చర్యలు తీసుకోవాలనీ, అధికారులంతా అప్రమత్తంగా ఉండాలని రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచార, పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి ఆదేశించారు. గోదావరి, కృష్ణా నది పరివాహక ప్రాంతాల్లో వరద నిర్వహణపై ఆయా జిల్లాల కలెక్టర్లతో గురువారం హైదరాబాద్‌లోని సచివాలయంలో గల తన ఛాంబర్‌లో మంత్రి శ్రీనివాస్‌రెడ్డి ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ..ప్రకృతి విపత్తుల వల్ల నష్టం జరిగిన తర్వాత స్పందించే దానికంటే నష్టం జరగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించారు. హైదరాబాద్ తరహాలోనే రాష్ట్ర స్థాయిలో ప్రధానంగా వరద ప్రభావిత ప్రాంతాలలో చేపట్టవలసిన చర్యలు, విపత్తుల నిర్వహణా విభాగం బలోపేతానికి తీసుకోవాల్సిన చర్యలపై హైడ్రా కమిషనర్, అగ్నిమాపక డీజీ, విపత్తుల నిర్వహణ కమిషనర్ , కమాండ్ కంట్రోల్ సెంటర్ డైరెక్టర్, నీటిపారుదల, ఆర్అండ్‌బి, ఆరోగ్య శాఖల కమిషనర్లతో ఉన్నత స్థాయి కమిటీని ఏర్పాటు చేశామని తెలిపారు. ఆ కమిటీ వారంలోగా ఇచ్చే నివేదిక ఆధారంగా చర్యలు తీసుకుంటామన్నారు. జూలై, ఆగష్టు, సెప్టెంబర్ నెలల్లో హఠాత్తుగా వచ్చే వర్షాల వల్ల ఊహించని వరదలు వస్తున్నాయనీ, గతానుభవాలను దృష్టిలో పెట్టుకొని ఇప్పటి నుంచే పకడ్బందీ చర్యలు తీసుకోవాలని సూచించారు. పరీవాహక ప్రాంతాల్లోని నివాసితులను గుర్తించి వారిని అక్కడి నుంచి శాశ్వతంగా తరలించాలనీ, వారికి ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చేలా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. విపత్తుల నిర్వహణ శాఖ సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకొని అన్ని శాఖలతో సమన్వయంతో పని చేయాలన్నారు.



# భారీ ప్రక్షాళన..

**మరో ముగ్గురు నాన్‌క్యాడర్ అధికారులకూ స్థానచలనం**

**సీనియర్ ఐఎఎస్‌లకు కీలక శాఖలు**

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :
రాష్ట్ర ప్రభుత్వం పరిపాలనలో భారీ ప్రక్షాళనకు శ్రీకారం చుట్టింది. ఒకేసారి ఏకంగా 36 మంది ఐఏఎస్‌లు, (3 నాన్ కేడర్) అధికారులను బదిలీ చేస్తూ గురువారం సాయంత్రం ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు ఉత్తర్వులు జారీ చేశారు. ప్రభుత్వంలోని కీలక శాఖలను సీనియర్ ఐఏఎస్ అధికారులకు బాధ్యతలను అప్పగి స్తూ బదిలీ చేసింది. రేవంత్ ప్రభుత్వం ఏర్పడి 16 నె లలు కావడంతో పూర్తిస్థాయిలో ప్రక్షాళన కార్య క్ర మం చేపట్టింది. గత ప్రభుత్వం నుంచి ఒకే డిపార్ట్‌మెంట్‌లో కొనసాగుతున్న సీనియర్ ఐఏఎస్‌ల నుంచి ఆ శాఖలను తొలగించి వేరే శాఖలకు బదిలీ చేసింది. రానున్న స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో పెట్టుకొ ని ఈ ప్రక్షాళన చేపట్టినట్టుగా ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. ఇందులో ముఖ్యంగా రెవెన్యూ శాఖ ముఖ్యకార్యదర్శిగా ఉన్న నవీన్‌మిట్టల్‌ను ఇందనశాఖ ము ఖ్య కార్యదర్శిగా, పంచాయతీ రాజ్ ముఖ్య కార్యదర్శి గా ఉన్న లోకేష్‌కుమార్‌ను రెవెన్యూ ముఖ్య కార్యదర్శిగా, గనుల శాఖ ముఖ్య కార్యదర్శిగా ఉన్న ఎన్. శ్రీ ధర్‌కు అదనంగా పంచాయతీరాజ్ శాఖ ముఖ్య కా ర్యదర్శిగా ప్రభుత్వం నియమించింది.

సిపిఆర్‌ఓగా జి.మల్సూర్ నియామకం : స్పెషల్ కమిషనర్‌గా చెక్క ప్రియాంకకు కీలక బాధ్యతలు అప్పగించింది. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సిపిఆర్‌గా (గ్రూప్ 1 అధికారి)గా పనిచేసిన జి.మల్సూర్‌ను ప్రభుత్వం నియమించింది. హైదరాబాద్, మేడ్చల్, ఖమ్మం, సంగారెడ్డి, హన్మకొండ, నిజామాబాద్ కలెక్టర్‌లను మారుస్తూ సిఎస్ ఉత్తర్వులు జారీ చేశారు.

ఎస్సీ అభివృద్ధి కార్యదర్శిగా జ్యోతి బుద్ధప్రకాశ్ : రెవెన్యూ ముఖ్య కార్యదర్శిగా లోకేష్‌కుమార్, ఇందనశాఖ ముఖ్య కార్యదర్శిగా నవీన్‌మిట్టల్, ఎస్సీ అభివృద్ధి కార్యదర్శిగా జ్యోతి బుద్ధప్రకాశ్, ఢిల్లీలో తెలంగాణ భవన్ రెసిడెంట్ కమిషనర్‌గా శశాంక్‌గోయల్, పంచాయతీరాజ్, గనుల శాఖ ముఖ్య కార్యదర్శిగా ఎన్.శ్రీధర్, ఢిల్లీలోని తెలంగాణ భవన్‌లో కేంద్ర ప్రభుత్వ ప్రాజెక్టులకు సమన్వయ కర్తగా గౌరవ్ ఉప్పల్, స్టాంపులు, రిజిస్ట్రేషన్ శాఖ ఐజీగా రాజీవ్‌గాంధీ హన్మంత్, సమాచార హక్కు చట్టం కమిషన్ కార్యదర్శిగా బి.భారతి లక్‌పతి నాయక్, ఆర్ అండ్ ఆర్ కమిషనర్‌గా కిల్లు శివకుమార్ నాయుడు, సాధారణ పరిపాలన విభాగం సంయుక్త కార్యదర్శిగా చిట్టెం లక్ష్మి, వ్యవసాయ, సహకార శాఖ సంయుక్త కార్యదర్శిగా,

మిగతా 8లో..

# జిల్లాల ఇన్‌ఛార్జి మంత్రుల మార్పు

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :
జిల్లా ఇ న్‌ఛార్జ్‌లుగా ఉన్న పలువురు మంత్రులను మారుస్తూ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. మహబూబ్‌నగర్ జిల్లాకు దా మోదర్ రాజనరసింహ, రంగారెడ్డి జిల్లాకు దుద్దిళ్ల శ్రీధర్ బాబు, వరంగల్ జిల్లాకు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, హైదరాబాద్‌కు పొన్నం ప్రభాకర్, నిజామాబాద్‌కు ధనసరి అనసూయ సీతక్క, కరీంనగర్‌కు తుమ్మల నాగేశ్వరరావు, ఆదిలాబాద్ జిల్లాకు జూ పల్లి కృష్ణారావును నియమించారు. అలాగే నూతనంగా మంత్రివర్గంలో స్థానం పొం దిన వివేక్ వెంకటస్వామిని మెదక్, అడ్లూ రి లక్ష్మణ్ కుమార్‌ని నల్గొండ, వాకిటి శ్రీహరిలను ఖమ్మం జిల్లాకు ఇన్‌ఛార్జ్ మం త్రులుగా నియమించారు. కాగా డిప్యూటీ సీఎం, విద్యుత్ శాఖ మంత్రి భట్టి విక్రమా ర్క, నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, అటవీ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డిలకు ఏ జిల్లాలను అప్పగించలేదు.



# కాళేశ్వరంపై సీబీఐ విచారణ కోరాలి



టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :
కాళేశ్వరం ప్రాజెక్టు అవినీతిపై రాష్ట్ర సర్కారు కేంద్ర ప్రభుత్వానికి లేఖ రాసి సీబీఐ విచారణ కోరాలని ఎంపీ డీకే అరుణ అన్నారు. బీజేపీ 11 ఏళ్ల పాలనలో రాష్ట్రంలో జరిగిన అభివృద్ధిపై వరంగల్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. రేవంత్‌రెడ్డి సీఎం కుర్చీలో ఎన్ని రోజులు ఉంటారో తెలియదని, ఉన్నప్పుడే కాళేశ్వరం అవినీతిలో సూత్రధారులు, పాత్రధారుల పేర్లను వెల్లడించి విశ్వసనీయతను చాటుకోవాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను నట్టేట ముంచిందని బీజేఎల్పీ ఉప నేత పాయల శంకర్ మండిపడ్డారు. రూ.2 లక్షలకు పైగా లోన్ ఉన్న రైతులకు రుణమాఫీ విషయంలో ఇప్పటికీ స్పష్టత లేదని విమర్శించారు. గురువారం బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరి వల్ల బ్యాంకర్లు రైతులకు కొత్తగా రుణాలు ఇచ్చేందుకు తిరస్కరిస్తున్నారని చెప్పారు.



# పిడుగులు పడి ఆరుగురు మృతి

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :
ఆదిలాబాద్ జిల్లాలోని వివిధ మండలాల్లో వేర్వేరు ఘటనలో పిడుగు పడి ఆరుగురు మహిళలు మృతి చెందారు. ఆదిలాబాద్ జిల్లా గాదిగూడ బేల మండలంలో గురువారం మధ్యాహ్నం పిడుగుపాటుకు ఆరుగురు మృతి చెందారు. గాదిగూడ మండలం పిప్రిల్ సౌరే గ్రామానికి చెం దిన శీడంరామ్ భాయి, పెందుర్తి మాధవరావు, పెందు రు సంజన, మంగు భీమ్ బాయ్ నలుగురు మృతి చెందగా వీరిలో ఒకే కుటుంబానికి చెందిన ఇద్దరు మృత్యువాత పడ్డారు. అదేవిధంగా బేల మండలం సంగడి గ్రామం లో పంట చేను లో విత్తనాలు నాటుతుండగా పిడుగు పడి గేడం నందిని (45), ఫోన్ కాస్ట్ గ్రామంలో పంట చేనులో కోవా సునీత (38) మృతి చెందారు. ఒకే రోజు ఆరుగురు మృతి చెందగా మరో నలుగురు తీవ్ర గాయాలతో రిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందు తున్నారు. మృతులంతా గిరిజనులే. స్థానికులు పిడుగు పడి మృతి చెందిన విషయాన్ని అధికారులకు, పోలీసులకు సమాచారం అందజేశారు.

TIMES OF VARTHA (13-06-2025)madkma_nelgiri main pages (13-02).qxd 6/13/2025 6:13 AM Page 2

since: 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com

జనరల్ న్యూస్
GENERAL NEWS

శుక్రవారం,
13-06-2025



## ఏఐటీయూసీ ప్రధాన కార్యదర్శి రాజ్ కుమార్ ను పరామర్శించిన ఏరియా నాయకులు



టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

మణుగురు నుండి భూపాలపల్లికి బుధవారం యూనియన్ పనిమీద వెళుతుండగా రోడ్డు ప్రమాదానికి గురై, భూపాలపల్లి సింగరేణి ఏరియా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్(ఏఐటియుసి) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్ కుమార్ ను గురువారం ఏరియాకి చెందిన ఏఐటీయూసీ యూనియన్ నాయకులు పరామర్శించారు. ఈ సందర్భంగా ప్రమాద వివరాలు తెలుసుకొని, ఆయనే ఆరోగ్యం కుదుటపడాలని ఆకాంక్షించారు. రాజ్ కుమార్ లను పరామర్శించిన వారిలో యూనియన్ బ్రాంచ్ కార్యదర్శి శైలేంద్ర సత్య నారాయణ, బ్రాంచ్ జాయింట్ కార్యదర్శి కంది శ్రీనివాస్, సిఈఆర్ క్లబ్ ఇంచార్జ్ బానయ్య, కేకే 5 గని పిట్ కార్యదర్శి గాండ్ల సంపత్ కుమార్, బండి సదానందం, మోడీ నరేష్ లు పాల్గొన్నారు.

## భూసమస్యల పరిష్కారం కోసమే భూభారతి చట్టం

### జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-

భూసమస్యల పరిష్కారం దిశగా ప్రభుత్వం ప్రవేశపెట్టిన భూభారతి నూతన ఆర్ఓఆర్ చట్టంలో భాగంగా నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులతో భూసమస్యలపై అందిన దరఖాస్తులను పరిష్కరించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. గురువారం జిల్లాలోని లక్షెట్టిపేట మండలం మోదెల గ్రామంలో ఏర్పాటు చేసిన రెవెన్యూ సదస్సును తహశిల్దార్ దిలీప్ కుమార్ తో కలిసి సందర్శించి, దరఖాస్తుల ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ, భూభారతి నూతన ఆర్ఓఆర్ చట్టంలో భాగంగా రెవెన్యూ సదస్సులు నిర్వహించి భూసమస్యలకు సంబంధించిన దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని తెలిపారు. ఈ దరఖాస్తులను రికార్డులతో సరి చూసి, క్షేత్రస్థాయిలో పరిశీలించి పరిష్కరించే దిశగా అధికారుల సమన్వయంతో చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. జూన్ 20 వరకు జిల్లాలోని అన్ని మండలాలలో (పైలెట్ మండలం అయిన భీమారం మినహా) కార్యచరణ ప్రకారం రెవెన్యూ సదస్సులు నిర్వహించి దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని తెలిపారు. నూతన చట్టంలో రికార్డులలో తప్పుల సవరణకు అవకాశం కల్పించడం జరిగిందని, రిజిస్ట్రేషన్, ముటేషన్



చేసేందుకు ముందు భూముల వివరాలు పూర్తి స్థాయిలో సర్వే చేసి, మ్యాప్ తయారు చేయడం జరుగుతుందని, పెండింగ్ సాదా బైనామా దరఖాస్తులను నిబంధనల ప్రకారం పరిష్కరించడం జరుగుతుందని, వారసత్వంగా వచ్చిన భూములకు విరాసత్ చేసే ముందు నిర్ణీత కాలంలో సమగ్ర విచారణ చేయడం, సంబంధిత వారసులకు నోటీసులు జారీ చేయడం జరుగుతుందని తెలిపారు. దరఖాస్తుతో పాటు రిజిస్టర్డ్ దస్తావేజులు, రెవెన్యూ రికార్డులు జతపరిచినట్లయితే త్వరగా పరిష్కరించేందుకు అవకాశం ఉంటుందని తెలిపారు. నెహ్రూనగర్, గాంధీనగర్ లలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, అంగన్వాడీ కేంద్రాలను సందర్శించి పరిసరాలు, తరగతి గదులు పరిశీలించారు. విద్యార్థులకు చదవడం, వ్రాయడం, మాట్లాడటం నేర్పించాలని, మెనూ ప్రకారం సకాలంలో పౌష్టికాహారం అందించాలని, పిల్లల శారీరక, మానసిక ఎదుగుదలను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ లోపం ఉన్న వారిని గుర్తించి తగు చర్యలు తీసుకోవాలని, విద్యార్థుల సంఖ్యను పెంపొందించాలని తెలిపారు. పిల్లలకు పాఠ్య పుస్తకాలు, నోట్ పుస్తకాలు, ఏక రూప దుస్తుల పంపిణీపై వివరాలు తెలుసుకున్నారు. మండల కేంద్రంలోని 30 పడకల ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలోని మార్చురీ గది నిర్మాణ పనులను సందర్శించి త్వరగా పూర్తి చేయాలని తెలిపారు. ప్రభుత్వ షెడ్యూల్డ్ కులాల బాలికల వసతిగృహాన్ని సందర్శించి స్టోర్ రూమ్, వంటశాల, గదులను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. విద్యార్థినులకు మౌళిక సదుపాయాలు కల్పించాలని, సకాలంలో మెనూ ప్రకారం పోషక ఆహారం అందించాలని, పరిశుభ్రత పాటించేలా విద్యార్థినులకు అవగాహన కల్పించాలని, వారి ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు. మైనార్టీ, జిల్లా పరిషత్ బాలికల ఉర్దూ ఉన్నత పాఠశాలను సందర్శించి పాఠశాల గదులు, పరిసరాలలో పారిశుధ్య నిర్వహణ పకడ్బంధీగా చేపట్టాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## బాలలను కార్మికులుగా మార్చే హక్కు ఎవరికీ లేదు

### బాల కార్మికుల సంకెళ్ళను తెంచే బాధ్యత అందరిది



టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

బాలలను కార్మికులుగా మార్చే హక్కు ఎవరికీ లేదని, బాలలను కార్మికుల మార్చిన వారిపై ప్రభుత్వానికి ఫిర్యాదు చేసి, వారి సంఖ్య పెంచే బాధ్యత అందరిపై ఉందని సోషల్ రిపబ్లికన్ అసోసియేషన్ అధ్యక్షుడు, అడ్వకేట్ రాజలింగు మోతె తెలిపారు. పట్టణంలోని మార్కెట్ చౌరస్తాలో అసోసియేషన్ ఆధ్వర్యంలో గురువారం ప్రపంచ బాల కార్మిక వ్యవస్థ వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకొని బాల కార్మికుల సంకెళ్లని తెంచుద్దాం, ప్రభుత్వానికి ఫిర్యాదు చేద్దాం అనే నినాదంతో కూడిన కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, బాలలు, బాలకార్మిక వ్యవస్థలో మగ్గిపోతే, దేశ భవిష్యత్తు అంధకారమవుతుందన్నారు. అందుకే బాలలకు తగిన విద్యాభ్యాసం, శిక్షణ అందించి, విలువైన మానవ వనరులుగా తీర్చిదిద్దాలని తెలిపారు. బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనను ప్రభుత్వంతో పాటు సమాజం సైతం బాధ్యతగా గుర్తించాలన్నారు. వ్యవసాయ సంస్కరణలు, ఉపాధి కల్పన పథకాలు, పేదల్లో సాంకేతిక నైపుణ్యాలు పెంపొందించటం, అవ్యవస్థీకృత రంగాలను ప్రోత్సహించటం, సహకార సంఘాల ఏర్పాటు, సాంఘిక భద్రతా పథకాల రూపకల్పన వంటి చర్యలు పరోక్షంగా బాలకార్మిక వ్యవస్థ నిర్మూలనకు ఉపయోగపడతాయన్నారు. అందువల్ల ప్రభుత్వం వీటిపై ప్రత్యేకంగా దృష్టిసారించాలని తెలిపారు. ఈకార్యక్రమంలో అసోసియేషన్ రాష్ట్ర నాయకుడు, సైకాలజిస్ట్ డాక్టర్ అంబాల సమ్మయ్య, సభ్యులు రాజు, సాయి లు పాల్గొన్నారు.

## సింగరేణి కార్మికులకు లాభాల వాటా చెల్లించాలి

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

సింగరేణి యాజమాన్యం గత ఆర్థిక సంవత్సరం 2024-25 ఆర్థిక సంవత్సరంలో సింగరేణికి వచ్చిన వాస్తవ లాభాలను ప్రకటించి, అందులో నుండి కార్మికులకు 35 శాతం లాభాల వాటా చెల్లించాలని సింగరేణి మైనింగ్ అండ్ ఇంజనీరింగ్ వర్కర్స్ యూనియన్ (హెచ్ఎంఎస్) కేంద్ర కమిటీ ఉపాధ్యక్షుడు పార్వతి రాజిరెడ్డి, ఏరియా ఉపాధ్యక్షుడు జే శ్రీనివాస్ లు డిమాండ్ చేశారు. గురువారం పట్టణంలోని యూనియన్ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ, 2024-25 వార్షిక సంవత్సరం ముగిసి మూడు నెలలైనా యాజమాన్యం కంపెనీకి వచ్చిన లాభాలు ఇంతవరకు ప్రకటించలేదన్నారు. జూన్ లోనే లాభాల వాటా 35 శాతం వెంటనే కార్మికులకు చేయాలని డిమాండ్ చేశారు. కార్మిక పిల్లలు జూన్ నెలలో పాఠశాల, కళాశాలకు ఫీజులు కట్టాల్సిన అవసరం ఎంతైనా ఉందని, కార్మికుల సంక్షేమం దృష్ట్యా వెంటనే జూన్ నెలలోనే లాభాల వాటా చెల్లించాలన్నారు. దాదాపు లక్ష్యాన్ని చేరుకున్న సుమారు 3 వేల కోట్ల వరకు లాభాలు వచ్చాయనే అంచనా ఉన్న, ఇంకా లాభాలు ప్రకటించకపోవడాన్ని తీవ్రంగా ఖండిస్తుందన్నామని తెలిపారు. ప్రత్యేక రాష్ట్రం ఏర్పడినాక అభివృద్ధిలో ముందుకు పోవాల్సిన సింగరేణి సంస్థ వెనక్కి పోవడం జరుగుతుందని విమర్శించారు. తెలంగాణ వచ్చిన తర్వాత కార్మికుల సంఖ్య 39 వేలకు దిగజారిందని, గనులు 19 కలవని, వీటిని అన్నింటిని ఎత్తివేసే



ప్రమాదం ఉందన్నారు. కొత్త గనులు, కొత్త పనుల కోసం అన్ని యూనియన్లు సంఘటితంగా పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు ఎర్ర శ్రీనివాసరెడ్డి, చొప్పరి రామస్వామి, పులిపాక గట్టయ్య, సంతోష్ లు పాల్గొన్నారు.

## త్వరలోనే మారుపేర్లపై ఆదేశాలు

### బాయి బాటలో ఐఎన్టియుసి నేతలు



టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

సింగరేణి యాజమాన్యం త్వరలోనే మారుపేర్ల పై ఆదేశాలు జారీ చేయడం జరుగుతుందని సింగరేణి కోల్ మైన్స్ లేబర్ యూనియన్ (ఐఎన్టియుసి) కేంద్ర కమిటీ సీనియర్ ఉపాధ్యక్షుడు కాంపెల్లి సమ్మయ్య, ఏరియా ఉపాధ్యక్షులు దేవి భూమయ్య లు తెలిపారు. బాయి బాట కార్యక్రమంలో భాగంగా గురువారం వారు ఏరియాలోని కాసీపేట 1 గనిని సందర్శించి, కార్మికుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, సింగరేణి సంస్థ నష్టాల్లో ఉన్నప్పుడు అప్పటి ప్రధానమంత్రి పివి నరసింహారావు ను, ఆర్థిక మంత్రి మన్మోహన్ సింగ్ లను కలిసి, సింగరేణి ఆర్థిక పరిస్థితిని వివరించి, వడ్డీ మాఫీ చేయించిన ఘనత యూనియన్ సెక్రటరీ జనరల్, రాష్ట్ర కనీస వేతనాల సలహా మండలి చైర్మన్ జనక్ ప్రసాద్ అని గుర్తు చేశారు. సింగరేణికి నూతన గనులను తీసుకువచ్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం సంప్రదింపులు జరుపుతూ, సింగరేణిలో మూసివేసిన గనులను తెరిపించి, సింగరేణి మనుగడ, భవిష్యత్తుకు కాపాడేందుకు జనక్ ప్రసాద్ చర్యలు చేపడుతున్నారన్నారు. ఇందులో భాగంగా గత సోమవారం రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క్ ను కలిసి, మారుపేర్ల పై తక్షణమే ఆదేశాలు ఇవ్వాలని కోరగా, స్పందించిన ఉప ముఖ్యమంత్రి ఈ మేరకు అధికారులకు ఆదేశాలు ఇవ్వడం జరిగిందని, త్వరలోనే మారుపేర్లు మార్చేందుకు ఆదేశాలు జారీ అవుతాయని తెలిపారు. రానున్న రోజుల్లో హైదరాబాద్ లో సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, యాజమాన్యంతో ప్రారంభించేందుకు జనక్ ప్రసాద్ కృషి చేస్తున్నారన్నారు. పెర్క్ పై ఐటి మినహాయింపు, సొంతింటి కల నెరవేర్చేందుకు రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డితో మాట్లాడి, భూమి ఇప్పించేందుకు ప్రభుత్వంతో మాట్లాడడం జరిగిందన్నారు. సింగరేణి ఉద్యోగులకు మెరుగైన సదుపాయాలు, నాణ్యత గల పనిముట్లు, వైద్య పరికరాలు తెప్పించడం కోసం కృషి చేస్తుంటే, కొంతమంది గిట్టని వారు అభద్రత భావంతో విమర్శలు చేస్తున్నారని, కార్మికులు వారికి తగిన గుణపాఠం చెబుతారని తెలిపారు. అధికారులు కార్మికులను ఇబ్బందులకు గురి చేయవద్దని, సమన్యాయంతో ఉత్పత్తి తీసుకురావడానికి సహకరించాలన్నారు. ఎన్నో త్యాగాలు చేసి కార్మిక హక్కులను సాధిస్తే, గెలిచిన సంఘం గతంలో వారసత్వ ఉద్యోగాలు పోగొట్టిందని, ఇప్పుడు యాజమాన్యంతో లోపాయికారి ఒప్పందం చేసుకుని, కార్మికులు లెటర్ ఇచ్చి, భయభ్రాంతులకు గురిచేస్తున్నారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ కేంద్ర కమిటీ జాయింట్ ప్రధాన కార్యదర్శి మిట్ట సూర్యనారాయణ, కార్యదర్శి శంకర్ రావు, ప్రచార కార్యదర్శులు పానుగంటి వెంకటస్వామి, బన్న లక్ష్మణ్ దాస్, చారి, నాయకులు మేడ సమ్మయ్య, బిక్షపతి, సీద్రాల రాజన్న, పైడిపల్లి శ్రీకాంత్, ఎర్రవెల్లి శంకర్, ఈదునూరి బాపు, శనిగారపు రవీందర్, సోగాల కన్నయ్య, అడెపు శ్రీకాంత్, దినేష్, రాజేశం, సంపత్, అట్లా శ్రీనివాస్, బాల్త శ్రీనివాస్, సంతోష్ పాండే, కమల్, రాజ్ కుమార్, తిరుపతి, తిరుపతి రెడ్డి లు పాల్గొన్నారు.

## బాలకార్మిక వ్యవస్థను సమూలంగా నిర్మూలిద్దాం

### జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-

జిల్లాలో బాలకార్మిక వ్యవస్థను సమూలంగా నిర్మూలించేందుకు అందరం సమిష్టిగా కృషి చేద్దామని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. గురువారం ప్రపంచ బాలకార్మిక వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లాలోని నస్పూర్లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో గల కలెక్టర్ చాంబర్లో జిల్లా కార్మిక శాఖ సహాయ కమీషనర్ వెంకటరమణతో కలిసి బాలకార్మిక వ్యతిరేక దినోత్సవం సంబంధిత గోడప్రతులను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ, బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని, అధికార యంత్రాంగం సమిష్టిగా కృషి చేయాలని తెలిపారు. బాలల హక్కులను కాపాడటం ప్రతి ఒక్కరి బాధ్యత అని, బాలకార్మిక వ్యవస్థ పిల్లల విద్యాభ్యాసం, అభివృద్ధికి ఆటంకమని, శారీరక, హాని కలిగిస్తుందని అన్నారు. బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనలో భాగంగా ప్రజలలో అవగాహన కల్పించాలని, బాలల హక్కులను కాపాడుతూ ప్రభుత్వాలు చేపట్టే కార్యక్రమాలలో కలిసి రావాలని అన్నారు. 18 సంవత్సరాల లోపు పిల్లలను పనిలో పెట్టకూడదు అని, 18 సంవత్సరాల లోపు పిల్లలతో పని చేయించినట్లయితే వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఎక్కడైనా బాల కార్మికులు పని చేస్తున్నట్లు కనిపిస్తే ఉచిత నెంబర్ 1098 లో సమాచారం అందించాలని, అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచడం



జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## మహిళలకు రక్షణ కల్పించడమే షీ టీం కర్తవ్యం



టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

ఆకతాయిల ఆట కట్టించి, మహిళలకు రక్షణ కల్పించడమే షీ టీం కర్తవ్యమని షీ టీం సభ్యులు తెలిపారు. గురువారం పట్టణంలోని సింగరేణి గనుల వృత్తి శిక్షణ కేంద్రం (జివిటిసి)లో శిక్షణ కార్మికులకు, ఉద్యోగులకు షీ టీం ఆద్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా షీ టీం సభ్యులు మాట్లాడుతూ, ప్రతి ఒక్కరూ వారి పిల్లలకు గుడ్ టచ్, బ్యాడ్ టచ్ గురించి తెలపాలని సూచించారు. ఈ సందర్భంగా వారికి సైబర్ నేరాల గురించి అవగాహన కల్పిస్తూ, మహిళలు ఎదైనా సమస్య వస్తే, వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేయాలన్నారు. వచ్చిన ఫిర్యాదు పై తక్షణమే షీ టీం పోలీసులు స్పందించి, సంబంధిత విభాగాలకు సమాచార అందజేయడం ద్వారా ఫిర్యాదు చేసిన మహిళకు షీ టీం బృందాలు సహాయం చేస్తాయని తెలిపారు. ఆకతాయిల నుండి మరీ ఇతర వేధింపులకు గురవుతున్న మహిళలు ఫిర్యాదు చేయాలంటే షీ టీం నెంబర్ 6303923700 ను అత్యవసర సమయంలో డల్ 100కు ఫిర్యాదు చేయాలని సూచించారు. ఫిర్యాదు చేసిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయన్నారు. ఈ కార్యక్రమంలో జివిటిసి మేనేజర్ గుండేటి శంకర్, షీ టీం సభ్యులు శ్రావణ్, జ్యోతి, శ్రీలత లు పాల్గొన్నారు.

## డ్రాయింగ్ టీచర్ ను నియమించాలి




టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

పట్టణంలోని సింగరేణి ఉన్నత పాఠశాల చదువుకునే విద్యార్థిని విద్యార్థులకు డ్రాయింగ్ టీచర్ ను నియమించాలని పలువురు విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు. డ్రాయింగ్ టీచర్ లేక విద్యార్థులు వారి నైపుణ్యానికి కోల్పోతున్నారన్నారు. సింగరేణి వ్యాప్తంగా సింగరేణి యాజమాన్యం 9 పాఠశాల నిర్వహిస్తుండగా ఒక పాఠశాలలోనే డ్రాయింగ్ టీచర్ కొనసాగుతున్నాడని, అతను సైతం త్వరలోనే రిటైర్డ్ కాబోతున్నాడని తెలిపారు. డ్రాయింగ్ టీచర్ లేక సింగరేణి వ్యాప్తంగా పాఠశాల విద్యార్థులు ఇబ్బంది పడుతున్నారని తెలిపారు. సింగరేణి ఎడ్యుకేషనల్ పాలసీ ప్రకారం విద్యార్థులకు బోధనలతో పాటు సృజనాత్మక విద్యను అందించడం ముఖ్యమని పలువురు అభిప్రాయపడ్డారు. విద్యార్థులు నైపుణ్యాన్ని మెరుగుపరచడం కోసం సింగరేణి యాజమాన్యం వెంటనే సింగరేణి వ్యాప్తంగా ఉన్న పాఠశాలలో డ్రాయింగ్ టీచర్ పోస్టులను భర్తీ చేయాలన్నారు.

## భూ సమస్యల పరిష్కారం కోసం దరఖాస్తుల స్వీకరణ

టైమ్స్ ఆఫ్ వార్త - భిక్కనూర్




భిక్కనూరు మండలంలోని పెద్ద మల్లారెడ్డి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం నందు భూభారతి (పైలెట్ ప్రాజెక్టు) సమస్యలపై రైతుల నుండి దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు అధ్యక్షులు బాలగోని రాజా గౌడ్, తెలిపారు. ఈ కార్యక్రమంలో సీఈఓ మోహన్ గౌడ్, సిబ్బందిరైతులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

since: 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
శుక్రవారం,
13-06-2025



## అంగన్వాడీ కేంద్రాలు, పిల్లల భవితకు పునాదులు




టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

రెండున్నర సంవత్సరాల పిల్లలను అంగన్వాడీ కేంద్రాలకు పంపించాలని, అంగన్వాడీ కేంద్రాలు అమ్మ ఒడి లాంటివని, పిల్లల భవిష్యత్తుకు పునాదులు లాంటివని జిల్లా సంక్షేమ శాఖ అధికారి రౌఫ్ ఖాన్ తెలిపారు. పట్టణంలోని విద్యానగర్ సెక్టర్ లో గల 4వ కేంద్రం,ఒకటవ జోన్ లోని 3వ కేంద్రంలోని అంగన్వాడి కేంద్రాలలో అంగన్వాడి బడిబాట కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో భాగంగా బడిబాట ర్యాలీ నిర్వహించారు. అనంతరం అంగన్వాడీ లో నూతనంగా చేరిన పిల్లలకు అక్షరాభ్యాసం, అన్నప్రాసన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిడిపిఓ విజయలక్ష్మి, సూపర్వైజర్ సరిత, అంగన్వాడి టీచర్లు, ఆయా లు, పిల్లలు, వారి తల్లితండ్రులు పాల్గొన్నారు.

## ఉరి వేసుకుని వ్యక్తి ఆత్మహత్య

టైమ్స్ ఆఫ్ వార్త - భిక్కనూర్



బిక్కనూరు మండలం పెద్ద మల్లారెడ్డి గ్రామానికి చెందిన సుర్ణబాబు (25) గురువారం ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. పోలీసులు, గ్రామస్తులు, తెలిపిన కథనం ప్రకారం అతని భార్య మమత , అతని తల్లి దేవవ్వ కి మధ్య గత మూడు నాలుగు రోజుల నుంచి డబ్బుల విషయంలో గొడవలు జరుగు తున్నాయి. ఇట్టి విషయాన్ని మనసులో పెట్టుకొని మనస్పర్ధానికి గురై తన రేకుల షెడ్లు లోఆత్మహత్య చేసుకున్నాడు. తల్లి దేవవ్వ ఫిర్యాదు మేరకు ఎస్సై దత్తాత్రి గౌడ్ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## రాష్ట్ర మంత్రి వివేక్‌కు శుభాకాంక్షలు తెలిపిన కళాకారులు

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-



నూతనంగా రాష్ట్ర మైనింగ్, కార్మిక ఉపాధి కల్పన శాఖ మంత్రిగా నియమితులైన తెలంగాణ ఉద్యమ నేత, చెన్నూరు ఎమ్మెల్యే డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి ని గురువారం హైదరాబాద్ లోని సోమాజిగూడ లో గల ఆయన నివాసంలో జిల్లాకు చెందిన పలువురు కళాకారులు ఆయ నను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి, ఎమ్మెల్యే వివేక్ ను శాలువాతో ఘనంగా సన్మానించి, పుష్ప గుచ్ఛం అందించి, శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా నృత్య కళా సమైఖ్య అధ్యక్షుడు రాకం సంతోష్, తెలంగాణ జానపద కళాకారుల సంఘ రాష్ట్ర కార్యదర్శి హనుమాన్ల మధుకర్, సభ్యులు రామగిరి అర్జున్, అడ్లగురి లక్ష్మణ్, ఏల్పుల రమేష్ బాబు, శ్రీకాంత్ లు పాల్గొన్నారు.

## విద్యార్థుల భవిష్యత్తుతో ఆటలాడుతున్న చౌటుప్పల్ నారాయణ స్కూల్

### నలపరాజు రమేష్ మునుగోడు నియోజకవర్గం అధ్యక్షులు


టైమ్స్ ఆఫ్ వార్త - చౌటుప్పల్ రిపోర్టర్ గజం శ్రవణ్ నేత




చౌటుప్పల్ మునిసిపాలిటీ పరిధిలో కంచరకుంట కాలనీలో ప్రభుత్వ నియమ నిబంధనలను తుంగలో తొక్కి దానికి విరుద్ధంగా నారాయణ స్కూల్ అడ్మిషన్స్ ప్రారంభించడం జరుగుతుంది కావున తక్షణమే స్కూల్ పై చర్యలు తీసుకోవాలని ఆధ్వర్యంలో చౌటుప్పల్ గారి కార్యాలయంలో వినతి పత్రం ఇవ్వడం జరిగింది.

## అదుపుతప్పి ఆటో బోల్తా.. ఐదుగురికి గాయాలు

టైమ్స్ ఆఫ్ వార్త-గాంధారి



గాంధారి మండలంలోని మేడిపల్లి వద్ద అదుపుతప్పి ఓ ఆటో బోల్తా పడింది. ఈ ప్రమాదంలో ఆటోలో ప్రయాణిస్తున్న ఐదుగురికి గాయాలయ్యాయి. స్థానికులు వెంటనే స్పందించి 108 అంబులెన్స్‌కు సమాచారం అందించారు. గాయపడిన ఐదుగురిని చికిత్స నిమిత్తం బాన్సువాడ ఏరియా ఆసుపత్రికి తరలించినట్లు 108 సిబ్బంది తెలిపారు. ప్రమాదానికి గురైన వారంతా గాంధారి మండల కేంద్రానికి చెందిన వారని మేడిపల్లి స్థానికులు వెల్లడించారు. ఇందులో ఇద్దరు చిన్న పిల్లలు ఉన్నారని వారికి తీవ్ర గాయాలు కాగా మరో ముగ్గురికి స్వల్ప గాయాలు అయినట్లు స్థానికులు తెలిపారు. మేడిపల్లి రోడ్డు వద్ద సిగ్నల్ లేకపోవడం వల్లనే ఈ ఘటన జరిగిందని స్థానికులు తెలిపారు

# విద్యారంగ బలోపేతం దిశగా ప్రభుత్వం చర్యలు

### జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్
### మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-



విద్యారంగాన్ని బలోపేతం చేసే దిశగా ప్రభుత్వం అనేక చర్యలు చేపడుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ లు తెలిపారు. గురువారం జిల్లాలోని లక్షెట్టిపేట మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన ప్రభుత్వ ఉన్నత పాఠశాల, జూనియర్ కళాశాల భవనాలను డిసిపి ఏ భాస్కర్, మంచిర్యాల నియోజకవర్గ శాసనసభ్యులు కొక్కిరాల ప్రేమసాగర్ రావు, జిసిసి చైర్మన్ కొట్నాక తిరుపతి, జిల్లా విద్యాధికారి యాదయ్య, జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి అంజయ్య, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి కిషన్, జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వర్ రావు, జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి గణపతి లతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ, జూన్ 12న రాష్ట్ర వ్యాప్తంగా 2025-26 విద్యా సంవత్సరంలో భాగంగా అన్ని పాఠశాలలు పున:ప్రారంభం అవుతున్నాయని, ఈ నేపథ్యంలో జిల్లాలోని లక్షెట్టిపేట మండలంలో 10 కోట్ల 20 లక్షల రూపాయల డిఎంఎఫ్టి, సిఎస్ఆర్, ఎస్డిఎఫ్ నిధులతో నిర్మించిన ప్రభుత్వ ఉన్నత పాఠశాల, జూనియర్ కళాశాల భవనాలను ప్రారంభించడం జరిగిందని తెలిపారు. ప్రభుత్వంచే నియమించబడిన అనుభవజ్ఞులు, నిష్ణాతులైన ఉపాధ్యాయులు, అధ్యాపకులతో విద్యార్థులకు విద్యాబోధన జరుగుతుందని, విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా త్రాగునీరు, విద్యుత్ సరఫరా, మూత్రశాలలు, వంటశాల, భోజనశాల ఇతర అన్ని మౌళిక సదుపాయాలు కల్పించడం జరిగిందని తెలిపారు. ఉపాధ్యాయులు తమకు అందుబాటులో ఉన్న వనరులను వినియోగించుకొని విద్యార్థులను తీర్చిదిద్దాలని, ఉపాధ్యాయులతో పాటు విద్యార్థుల తల్లిదండ్రులు తమ పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ వహించి వారికి మంచి భవిష్యత్ అందించేందుకు కృషి చేయాలని తెలిపారు. మానవ తప్పిదాలు సహజమని, చెడు జరిగినప్పుడు మాత్రమే ప్రచారం చేయడం కాకుండా మంచి విషయాలపై విస్తృత ప్రచారం చేయాలని, విద్యార్థులను సన్మార్గం వైపు నడిపించాలని అన్నారు. అన్ని వర్గాల వారికి అందుబాటులో ఉండేది, భవిష్యత్ కు ఉపయోగపడేది విద్య మాత్రమేనని, ప్రభుత్వం అందిస్తున్న విద్యా వనరులను విద్యార్థులు సద్వినియోగం చేసుకొని ఉన్నత శిఖరాలను ఎదగాలని ఆకాంక్షించారు. ప్రభుత్వం 2047 రైసింగ్ లక్ష్యంగా పని చేస్తుందని, ప్రస్తుత అంగన్వాడీ పిల్లలు 2047 నాటికి వర్కుర్స్ కు ఎదుగుతారని, వారి అభివృద్ధే ధ్యేయంగా కృషి చేయడం జరుగుతుందని తెలిపారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడంలో భాగంగా జూనియర్ కళాశాలలో సిసి కెమెరాలు ఏర్పాటు చేయడం జరిగిందని, ఈ విద్యా సంవత్సరంలో విద్యార్థినీ, విద్యార్థుల సంఖ్యను పెంపొందించి వార్షిక పరీక్షలలో ఉన్నతమైన ఫలితాల సాధన దిశగా కృషి చేయడం జరుగుతుందని తెలిపారు. ఇంటర్మీడియట్ విద్యార్థులకు కళాశాల ప్రారంభానికి ముందే పాఠ్య పుస్తకాలను అందుబాటులో ఉంచడం జరుగుతుందని, పాఠశాలలు ప్రారంభమైనందున తొలి రోజునే విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు, నోట్ పుస్తకాలు, ఏకరూప దుస్తులు అందించడం జరిగిందని తెలిపారు. డిసిపి మాట్లాడుతూ, లక్షెట్టిపేటలో నిర్మించిన ప్రభుత్వ ఉన్నత పాఠశాల, జూనియర్ కళాశాల భవనాలు రాబోయే తరాలకు శాశ్వత చిరునామాగా నిలిచిపోతాయని, ఎంతో మంది విద్యార్థులకు మంచి భవిష్యత్తును అందించడం జరుగుతుందని తెలిపారు. తల్లిదండ్రులతో సమానంగా గురువులకు ప్రాధాన్యత ఇవ్వడం జరిగిందని, విద్యార్థుల జీవితాలను తీర్చిదిద్దే ఏకైక వృత్తి ఉపాధ్యాయ వృత్తి అని అన్నారు. విద్యార్థులు తమ ఇండ్లలో కంటే ఎక్కువ కాలం పాఠశాలలో గడుపుతారని, విద్యార్థుల జీవితాలపై ఉపాధ్యాయుల ప్రభావం అధికంగా ఉంటుందని, వారిని సన్మార్గంలో తీర్చిదిద్ది దేశానికి మంచి పౌరులుగా అందించాలని తెలిపారు. మంచిర్యాల నియోజ కవర్గ శాసనసభ్యులు మాట్లాడుతూ, ప్రభుత్వ ఉన్నత పాఠశాల, జూనియర్ కళాశాల భవన నిర్మాణం ఇంత త్వరగా పూర్తి కావడంలో అధికార యంత్రాంగం పూర్తి స్థాయిలో సహకరించిందని, 10 నెలల కాలంలో భవన నిర్మాణం పూర్తి చేసి ప్రారంభించడం జరుగుతుందని తెలిపారు. ప్రతి ఒక్కరికి చదువు అనేది పునాది వంటిదని, ప్రభుత్వ పాఠశాలలు దేవాలయాల వంటివని, ఇక్కడ చదివే విద్యార్థులకు గుణాత్మక విద్యతో పాటు విలువలు బోధించబడతాయని, సమాజ సేవ అలవడుతుందన్నారు. ప్రపంచంలోనే యువత అధిక మొత్తంలో ఉన్న దేశం మనదేనని, సరిగ్గా వినియోగించుకుంటే ప్రపంచంలోనే అత్యున్నత శక్తిగా ఎదుగుతామని తెలిపారు. ప్రైవేట్, కార్పొరేట్ విద్యా సంస్థలకు ధీటుగా ప్రభుత్వ విద్యా సంస్థలలో అన్ని రకాల సదుపాయాలు కల్పించడం జరుగుతుందని, భావి తరాలకు మంచి భవిష్యత్ అందించాలనే లక్ష్యంతో ఆలోచించి తాను చదివిన పాఠశాల, కళాశాల నూతన భవనాన్ని నిర్మించడం జరిగిందని తెలిపారు. నిబద్ధత, క్రమశిక్షణ, పట్టుదలతో ముందుకు వెళితే ఏదైనా సాధ్యమేనని, ఇష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని తెలిపారు. జిల్లాలో 283 పాఠశాలలలో అభివృద్ధి పనులు చేపట్టడం జరిగిందని, గత సంవత్సరం 4 వేల 800 మంది విద్యార్థులు అదనంగా విద్య అభ్యసించారని తెలిపారు. ప్రభుత్వం విద్యార్థుల కొరకు యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ పాఠశాలలను ఏర్పాటు చేసి విద్యా వ్యవస్థను పటిష్టపరిచేందుకు కృషి చేస్తుందని తెలిపారు. విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడంలో ఉపాధ్యాయులు బాధ్యతగా వ్యవహరించాలని, విద్యా రంగంలో జిల్లా రాష్ట్రానికే ఆదర్శంగా నిలువాలని ఆకాంక్షించారు. అనంతరం ఎస్ఎస్సి, ఇంటర్మీడియట్ వార్షిక ఫలితాలలో ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులను శాలువాలతో సన్మానించి జ్ఞాపికలు అందజేశారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఉద్యమ చరిత్ర పాఠ్యాంశాన్ని తీసివేయడం దుర్మార్గపు చర్య

### గిర్కటి నిరంజన్ గౌడ్ బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు చౌటుప్పల్

టైమ్స్ ఆఫ్ వార్త - చౌటుప్పల్ రిపోర్టర్ గజం శ్రవణ్ నేత



యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ పదవ తరగతి పాఠ్యపుస్తకాలలో తెలంగాణ ఉద్యమ చరిత్ర పాఠ్యాంశాన్ని తీసివేయడం దుర్మార్గమైన చర్య అని చౌటుప్పల్ టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు గిర్కటి నిరంజన్ గౌడ్ ఒక ప్రకటనలో తెలియజేశారు కొన్ని దశాబ్దాల కాలం తెలంగాణ ప్రజలకు ఉద్యోగాల్లో,నీటిలో అనేక రంగాల్లో జరిగిన అవమానాలు,అణచివేతకు గురై ఎన్నో ఉద్యమాలు చేసి సాధించుకున్న తెలంగాణ రాష్ట్ర చరిత్రను,వారి త్యాగాలను వచ్చే తరానికి తెలియజేయడం మన బాధ్యత అని నాడు కేసీఆర్ గారు పాఠ్య పుస్తకాలలో చేర్చారు అదే విధంగా ఎంతో మంది విద్యార్థులు వారి ప్రాణాన్ని సైతం లెక్క చేయకుండా తెలంగాణ వస్తే నేను కాకపోయినా నా వచ్చే తరాలు బాగుపడతాయి అని వారి ప్రాణాలు త్యాగం చేస్తే అలాంటి ఒక గొప్ప ఉద్యమ చరిత్రను తుడిచి వేసే విధంగా రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం నడుచుకుంటుంది ఇది సరికాదు,మీరు తెలంగాణ రాష్ట్ర చరిత్రలో ఈనాడు ఎక్కడ ఉద్యమంలో లేరని మీ పాత్ర కూసంతైన లేదని ఇలా చేస్తున్నారా ? మీరు ఎన్ని రకాలుగా వ్యక్తీకరించిన మీ కాంగ్రెస్ పార్టీ ఎప్పటికీ తెలంగాణ ద్రోహులే ఈ తెలంగాణ భూభాగం ఉన్నంత వరకు మీరు చేసిన అన్యాయం మరువదని కాంగ్రెస్ పార్టీ రేవంత్ రెడ్డికి హెచ్చరిస్తున్నాము అదే విధంగా ఆ పాఠ్యాంశాన్ని వెనువెంటనే పాఠ్య పుస్తకాలలో అదేవిధంగా ఉంచాలి,అసలు వచ్చే తరాలు ఉద్యమ చరిత్ర తెలుసు కోవాల లేక మీరు మీ కాంగ్రెస్ పార్టీ చేసినా ద్రోహాలను,అవినీతి ఇతర విషయాలు తెలుసుకోవాల ? తక్షణమే ఆ పాఠ్యాంశాన్ని చేర్చాలి లేని యెడల ఏ విధంగా నైతే నాడు ఉద్యమం చేసి మీ మెడలు వంచామే అదే విధంగా ఆ పాఠ్యాంశాన్ని చేర్చే మళ్ళీ ఉద్యమిస్తామని హెచ్చరించారు

## నిరుద్యోగ యువతకు ఉచిత నైపుణ్య శిక్షణ కొరకు దరఖాస్తుల స్వీకరణ

### టాస్క్ ఆర్సి మేనేజర్ జి సాయికుమార్

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-

తెలంగాణ అకాడమీ ఫర్ స్కిల్ అండ్ నాలెడ్జ్ డిపార్ట్మెంట్ (టాస్క్)చే 2వ బ్యాచ్ ఉపాధి సామర్థ్యాన్ని పెంచే నైపుణ్య శిక్షణ అందించడం కొరకు అర్హులైన నిరుద్యోగ అభ్యర్థుల నుండి దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని టాస్క్ ఆర్సి మేనేజర్ జి సాయికుమార్ గురువారం ప్రకటనలో తెలిపారు. 30 రోజుల పాటు అర్హత గల యువతకు పరిశ్రమ సంబంధిత నైపుణ్యాలను అందించి వారి ఉపాధి అవకాశాలను పెంపొందించడం జరుగుతుందని తెలిపారు. నిరుద్యోగ యువతకు శిక్షణలో భాగంగా సి, జావా, పైథాన్, ఆప్టిట్యూడ్ రీజనింగ్ (ఎఆర్), ఇంటర్వ్యూ నైపుణ్యా లలో శిక్షణ అభ్యర్థుల వయస్సు 18-30 సంవత్సరాల మధ్య ఉండాలని, డిగ్రీ, డిప్లొమా, బిటెక్ పూర్తి చేసి ఉండాలని తెలిపారు. శిక్షణ కార్యక్రమం అనంతరం నైపుణ్యత గల అభ్యర్థులకు ఉపాధి అవకాశానికి సహాయం అందించబడుతుందని తెలిపారు. ఆసక్తి, అర్హత గల అభ్యర్థులు జూన్ 15 లోగా తమ వివరాలను రిజిస్ట్రేషన్ చేసుకోవాలని, జూన్ 16 నుండి కార్య క్రమం ప్రారంభించడం జరుగుతుందన్నారు. ఇతర వివరాలకు 9502786438 నంబర్లో, ఆన్లైన్లో లో సంప్రదించ వచ్చునని తెలిపారు. అర్హులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

## ఏరియాను సందర్శించిన అప్మెల్ ఎండి నాగరాజు

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

సింగరేణి ఏరియాను గురువారం అప్మెల్ ఎండి నాగరాజు సందర్శించారు. సందర్భంగా ఏరియా జిఎం కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో జూన్ 30న పదవీ విరమణ పొందబోతున్న నాగరాజు ను ఏరియా జిఎం జి దేవేందర్, జిఎం కార్యాలయ హెచ్వోడీ లు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయనకు శాలువతో ఘనంగా సన్మానించి, జ్ఞాపికను, మొక్కను బహూకరించారు. అనంతరం ఏరియా జిఎం జి దేవేందర్ మాట్లాడుతూ, ప్రతి ఒక్క ఉద్యోగికి పదవి విరమణ అనివార్యమని తెలిపారు. పదవి విరమణ అనంతరం ఆయన ఆయురారోగ్యాలతో సంతోషంగా జీవనం కొనసాగించాలని ఆకాంక్షించారు. సింగరేణిలోని అన్ని ఏరియాలలో చాలా అనుభవం కలిగిన వ్యక్తి నాగరాజు అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఎస్ఓటు జిఎం విజయ్ ప్రసాద్, ఏరియా ఇంజనీర్, ఈ అండ్ ఎం వెంకటరమణ, శాంతిఖని గ్రూప్ ఏజెంట్ ఖాదీర్, ఏరియా పర్సనల్ మేనేజర్ ఎస్ శ్యాంసుందర్, ఏరియా రక్షణ అధికారి ఎం రవీందర్, ఐఈడి, ఎస్ఈ కే కిరణ్ కుమార్, డిజిఎం ఎఫ్ అండ్ ఏ ఆర్విఎస్ఆర్కె ప్రసాద్, ఏరియా ఉన్నతాధికారులు పాల్గొన్నారు.




## విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు దుస్తుల పంపిణీ

టైమ్స్ ఆఫ్ వార్త, శంకర్ పల్లి:



శంకర్పల్లి లోని టిఎస్ మోడల్ పాఠశాలలో ఉచిత పాఠ్య పుస్తకాలు, నోటుబుక్కులు, దుస్తులు పంపిణీ కార్యక్రమం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శోభారాణి మాట్లాడుతూ విద్యార్థులకు పాఠశాలలో అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నామని ల్యాబ్లు, ప్రాక్టికల్స్ కోసం పరికరాలు అందుబాటులో ఉన్నాయని విద్యార్థులందరూ క్రమం తప్పకుండా పాఠశాలకు రావాలని విద్యార్థులను తమ తల్లిదండ్రులు ఒక ఒక కంట కనిపెడుతూ ఉండాలని విద్యార్థులు చెడు మార్గం లో వెళ్లకుండా వారికి అవగాహన కల్పిస్తూ ఉండాలని తెలిపారు. విద్యార్థులకు అన్ని సబ్జెక్టులకు అందరూ ఉపాధ్యాయులు అందుబాటులో ఉన్నారని తల్లిదండ్రులతో వారు చెప్పారు. అలాగే విద్యార్థులు రోజువారి హోంవర్క్ లో క్రమం తప్పకుండా తమ తల్లిదండ్రులు చేయించాలని వారికి అవగాహన కల్పించారు. శంకర్పల్లి ఎంఈఓ అక్బర్ మాట్లాడుతూ పాఠశాలలో అన్ని వసతులు అందుబాటులో ఉంటాయని విద్యార్థులు వాటినిసద్వినియోగం చేసుకోవాలని వారు తెలిపారు. మున్సిపల్ కమిషనర్ యోగేష్ మాట్లాడుతూ విద్యార్థులు చిన్న వయసు నుండే పరిశుభ్రతను అల వాటు చేసుకోవాలని చెత్తను ఎక్కడపడితే అక్కడ వేయకుండా చితబుట్టలో వేయాలని తల్లిదండ్రులకు విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ యోగేష్, ఎంఇఓ అక్బర్, ఎఎపిసి ఛైర్పర్సన్, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు

## పోతంగల్ కుర్దు ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి స్కూల్ లోని వంటగది పరిశీలించిన

### ఎంపీడీవో రాజేశ్వర్

టైమ్స్ ఆఫ్ వార్త - గాంధారి



గాంధారి మండలంలోని పోతంగల్ కుర్దు గ్రామంలో గురువారంఎంపీడీవో రాజేశ్వర్ ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి స్కూల్లోనే వంటగదిని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ.. గ్రామానికి చెందిన లబ్ధిదారుల సకాలంలో ఇంటి నిర్మాణానం చేపట్టి లబ్ధి పొందాలని తెలియజేశారు. అనంతరం స్కూల్లోని వంటగదిని పరిశుభ్రంగా ఉంచాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమం లో స్కూల్ సిబ్బంది, లబ్ధిదారులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

since: 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
శుక్రవారం,
13-06-2025


# మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

**సీఐటీయూ, టియుసిఐ, ఏఐటీయూసీ ఆధ్వర్యంలో కమిషనర్ కు వినతి**

టైమ్స్ అఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



మున్సిపల్ కార్పొరేషన్ లో పనిచేస్తున్న కార్మికుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ టియుసిఐ, సిఐటియు, ఏఐటియుసి సంఘాల బాధ్యులు మున్సిపల్ కమిషనర్ దిలీప్ కుమార్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీఐటి యు జిల్లా ఉపాధ్యక్షుడు రమేష్ బాబు, టీయుసీఐ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం. సుధాకర్, ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి వై. ఓమయ్య మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన 100 రోజుల పారిశుద్ధ్య కార్యక్రమం పేరుతో మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో పనిచేస్తున్న కార్మికులతో ఆదివారం, పండగ సెలవులు కూడా ఇవ్వకుండా పనిచేయిస్తున్నారన్నారు. ఒకవైపు వర్షాలు కురుస్తుండడం, తగిన పనిముట్లు, భద్రతా పరికరాలు లేకపో వడంతో పారిశుద్ధ్య కార్మికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నార న్నారు. సెలవులు లేకుండా విధులు నిర్వహిస్తున్న కార్మికులు అనారోగ్యానికి గురవుతున్నారన్నారు. కార్మికులకు పనిముట్లు, రైన్ కోట్లు గ్లౌజులు, బూట్లు ఇవ్వలేదన్నారు. పర్మినెంట్ కార్మికులతో పాటు కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికులకు కూడా అన్ని రకాల పనిముట్లు, భద్రత పరికరాలు అందివ్వాలన్నారు. మున్సిపల్ కార్మికులందరికీ ఐడీ కార్డులు ఇవ్వాలన్నారు. డిమాండుకు సరిపడా కార్మికుల సంఖ్య లేకపోవడంతో కార్మికులపై అధిక పనివారం పడుతుందన్నారు. వెంటనే ఖాళీ పోస్టులను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. స్పందించిన కమిషనర్ ఆదివారం, పండగ సెలవులు అమలు చేస్తామని, ఐడి కార్డులు, పనిముట్లు కార్మికులందరికీ త్వరలోనే అందజేస్తామని, మిగతా సమస్యలు కూడా పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి నరసింగ రావు, నాయకులు ఫిరోజ్ అలీ తదితరులు పాల్గొన్నారు.

# రైతులు రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చూసుకోవాలి

**డిప్యూటీ తాసిల్దార్ రోజా**

టైమ్స్ ఆఫ్ వార్త - భిక్కనూర్




బిక్కనూరు మండలంలోని కాచాపూర్ గ్రామంలో గురువారం డిప్యూటీ ఎమ్మార్వో ఆధ్వర్యంలో రైతుల భూముల సమస్యల పరిష్కారం కోసం రైతు సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని డిప్యూటీ తాసిల్దార్ రోజా తెలిపారు. రైతులకు ఏమైనా సమస్యలు ఉంటే దరఖాస్తులు చేసుకోవాలని కోరారు. రెవెన్యూ సదస్సులులో వచ్చిన ఫిర్యాదులను పరిష్కారానికి కృషి చేస్తా మని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ నజీముద్దీన్, జూనియర్ అసిస్టెంట్ పర మాత్మ గౌడ్, రాజు, ఆర్ రాజు, రికార్డ్ అసిస్టెంట్ బాలరాజ్, గ్రామస్తులు రైతులు పాల్గొన్నారు.

# పేకాట స్థావరంపై పోలీసుల దాడి

**ఇరువురు పేకాట రాయుళ్ల అరెస్ట్**

**రూ.9400ల నగదు, మూడు సెల్ ఫోన్లు స్వాధీనం**

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-



పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలోని గాంధీ నగర్‌లోని ఒక ఇంట్లో పేకాట ఆడుతున్నారనే విశ్వసనీయ సమాచారం మేరకు పేకాట స్థావరంపై పట్టణ పోలీసులు దాడి చేసి, పేకాటరాయుళ్లను అదుపులోకి తీసుకోవడం జరిగిందని పట్టణ ఎస్ఐ ఎస్ రాజశేఖర్ తెలిపారు. పేకాట స్థావరంలో మొత్తం 5గురు వ్యక్తులు పేకాట ఆడుతుండగా, ముగ్గురు అక్కడినుండి పారిపోగా, ఇద్దరిని అదుపులోకి తీసుకోవడం జరిగిందన్నారు. పట్టుకున్న ఇద్దరు వ్యక్తుల నుండి 9400 రూపాయల నగదు, 3 మొబైల్ ఫోన్ లు స్వాధీనం చేసుకుని, వాటి సీజ్ చేయడం జరిగిందని తెలిపారు. అరెస్టు అయిన వారిలో పట్టణంలోని గాంధీ నగర్ కు చెందిన జూకంటి సాగర్, పట్టణంలోని ప్రాణహిత కాలనీకి చెందిన నెల్లూరు నాగరాజు లు కలరు. అదే విధంగా పరారైన వారిలో నాగార్జున కాలనీకి చెందిన భాగం రవి, రామన్ కాలనీకి చెందిన సంతోష్, సురేష్ కలరని తెలిపారు. పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో పోలీస్ ఉన్నతాధికారుల ఆదేశాలతో అక్రమ, అసాంఘిక కార్యాలయాలపై నిఘా పటిష్టం చేసి, పక్కా సమాచారంతో దాడులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఏఎస్ఐ మాజిద్ ఖాన్, కానిస్టేబుల్ లు రాకేష్, మహేష్, కృష్ణ, చిరంజీవి, శ్రీనివాస్ లు పాల్గొన్నారు.

# భూభారతి చట్టం భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం

**నేడు చెన్నపూర్, మేడిపల్లి రెవెన్యూ సదస్సు..**

**తహసీల్దార్ రేణుక చౌహన్**

టైమ్స్ ఆఫ్ వార్త - గాంధారి

భూ సమస్యల పరిష్కారం కొరకు గాంధారి మండలంలోని చెన్నాపూర్, మేడిపల్లి గ్రామాలలో శు క్రవారం రోజు రెవిన్యూ సదస్సులు నిర్వహిస్తున్నట్లు తహసీల్దార్ రేణుక చౌహన్ తెలిపారు. ఈ రెండు గ్రామాల సంబందించిన ప్రజలు గ్రామపంచాయతీ కార్యాలయం నందు ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు రెవెన్యూ సదస్సును నిర్వహిస్తున్నట్లు ఆమె తెలిపారు. భూ సమస్యలున్న రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ తెలిపారు. ప్రజలందరూ మీకు ఏమైనా భూ సమస్యలున్న రైతులు,రెవెన్యూ సదస్సు అప్లికేషన్ ఫారంలో, భూ సమస్యల వివరాలను పొందుపరిచి వాటికి సంబంధించిన ఆధారాలు జిరాక్స్ పత్రాలను జత చేసి రెవెన్యూ అధికారులకు అందజేయాలని తెలిపారు. ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఆమె సూచించారు.



# జూలై 7న ఎమ్మార్పీఎస్ 31వ ఆవిర్భావ దినోత్సవాన్ని విజయోత్సవంగా జరుపుకుందాం

**కామారెడ్డి జిల్లా పర్యవేక్షకులు మంథని సామ్యేల్ మాదిగ పిలుపు..**

టైమ్స్ ఆఫ్ వార్త-గాంధారి



మందకృష్ణ మాదిగ నాయకత్వంలో ముప్పై సంవత్సరాల క్రితం ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ అనే ఒక సామాజిక ఉద్యమం నిర్విరామంగా పోరాడి విజయం సాధించిందని, ఆనాటి మాదిగ లో ఉద్యమం నేడు అన్ని వర్గాల ప్రజలకు కూడా అనేక హక్కులు అందించి మాదిగల ఉద్యమం మానవతా ఉద్యమం గా మారిందని, ఈ జూలై 7 న జరిగే ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవాన్ని అన్ని గ్రామాల్లో మండలాలలో ఘనంగా జరుపుదామని అందుకు అన్ని గ్రామాల్లో సంస్థగత నిర్మాణాలను ఈనెల రోజుల్లో బలోపేతం చేయాలి పిలుపునిస్తున్నాం అని తెలిపారు.జిల్లా పర్యవేక్షణలో భాగంగా గురువారం రోజు కామారెడ్డి జిల్లా గాంధారి మండల కేంద్రంలో ముఖ్యుల సమావేశం జరిగింది అని ఆయన పేర్కొన్నారు. ఈసమావేశంలో జిల్లా పర్యవేక్షకులు మంథని సామ్యేల్ మాదిగ మాట్లాడడం జరిగింది తెలిపారుఈకార్యక్రమం లో సీనియర్ నాయకులు పెద్ద పూరి గంగారాం మాదిగ కొత్తోల్ల యాదగిరి మాదిగ, కొక్కొండ డాకయ్య మాదిగ,జి సాయిలు నర్సింహులు పి చిమ్మయ్య బస్స నారాయణ సరగల్ల సాయిలు జి రాములు బి శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు నోటు పుస్తకాలు పంపిణీ



టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని

చింతకాని మండలం పరిధిలోని చిన్నమండవ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పాఠశాల స్థల దాత మాజీ సర్పంచ్ పర్చ రామచంద్ర రావు గారి ఆధ్వర్యంలో విద్యార్థులకు నోటు పుస్తకాలు పంపిణి చేయడం జరిగింది. ఈ సందర్భంగా అమ్మ ఆదర్శ చైర్మన్ గుండ్ల సౌజన్య మాట్లాడుతూ ప్రభుత్వం పాఠశాల మొదటి రోజు పుస్తకాలు , నోట్ బుక్స్ యూనిఫామ్ పంపిణీ చేయడం అనేది గొప్ప విషయం, ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు చేర్పించేదుకు కృషి చెయ్యాలని అన్నారు... గత విద్యా సంవత్సరంలో 100% ఉత్తీర్ణత వచ్చిందని అలాగే ఈ విద్యా సంవత్సరంలో కూడా పదవ తరగతి ఫలితాలు 100శాతం వచ్చేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని కోరారు.. ఈ కార్యక్ర మంలో పాఠశాల స్థల దాత మాజీ సర్పంచ్ పర్చ రామచంద్ర రావు,పాఠశాల ప్రధానోపా ధ్యాయులు జెట్టి రాంబాబు , ఉపాధ్యాయులు పుల్లారావు, మంజుల , నాగేశ్వరావు, అంజత్ ఖాన్,పూర్ణ చంద్రరావు, సుధ రాణి, ఉషా పాల్గోన్నారు.

# డీఎంహెచ్వోకి వినతి పత్రం

టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని



మెడికల్ ల్యాబ్ టెక్నీషియన్ వెయిటేజీ విషయంలో అవక తవకలు .ల్యాబ్ టెక్నీషియన్ కి ఇవ్వవలసిన అనుభవ సర్టిఫికేట్ ల్యాబ్ అటెండెంట్ కి, ల్యాబ్ మేనేజర్ కి, సూపర్ వైజర్ లకి ఇచ్చి అసలైన ల్యాబ్ టెక్నీషియన్ కి అన్యాయము చేయలని కొంధరు అధికారులు అవకతవకలకు పాల్పడినారు.ఇట్టి విషయమై డీఎంహెచ్వో కళావతిబాయి కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది ఇందులో బాగంగా నారపోగు ఉమా శేఖర్ ,బుర్రి ఉపేంద్ర పాల్గొన్నారు దిని పైన విచారణ జరిపి ఎం హెచ్ ఆర్ బి ఆశావహులాకి న్యాయమ్ చేయాలనీ కోరనైనధి.

# డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల లబ్ధిదారుల సమస్యల పరిష్కారానికి కృషి

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-



పట్టణంలోని డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల లబ్ధిదారులకు సమస్యలు పరిష్కరించే విధంగా వారికి లబ్ధి చేకూర్చే విధంగా ముమ్మరంగా పనులు చేపట్టడం జరిగిందని కాంగ్రెస్ పార్టీ నాయకుడు ఎండి పాషా, ఓరగంటి సురేందర్ లు తెలిపారు. గురువారం పట్టణంలోని 4వ వార్డు డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పరిసర ప్రాంతంలో నిర్వహిస్తున్న బోర్ వెల్ పనులను వారు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, రాష్ట్ర మైనింగ్, కార్మిక ఉపాధి కల్పన శాఖ మంత్రి, చెన్నూరు ఎమ్మెల్యే డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి ఆదేశానుసారం డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పరిసర ప్రాంతంలో ప్రజలకు నీటి ఏదైనా నివారించేందుకు బోర్వెల్ వేయించడం జరిగిందని తెలిపారు. ప్రజలకు ఇచ్చిన ఇండ్లను ప్రజలు వినియోగించుకోవడానికి అనుకూలంగా ఉండే విధంగా పనులు వేగవంతంగా పూర్తి చేయడం జరుగుతుందన్నారు. ప్రజలకు ఇలాంటి ఇబ్బందులు ఉన్న తక్షణమే వారి ఇబ్బందులను పరిష్కరించడానికి, ప్రజలకు అందుబాటులో ఉంటూ, వారి సమస్యలను వెంటనే పరిష్కరిస్తామని ఇచ్చిన మాట మేరకు నియోజకవర్గంలో అభివృద్ధిని అతి తక్కువ సమయంలో, వేగవంతంగా నిర్వహిస్తూ, ప్రజల మన్ననలు పొందుతున్న ప్రజా నాయకుడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు బత్తుల శ్రీనివాస్ రాం రాజేష్ లు పాల్గొన్నారు.

# విద్వేషాలు రెచ్చగొట్టే విధంగా పోస్టులు చేయరాదు

**పట్టణ ఎస్ఐ ఎస్ రాజశేఖర్**

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-



సామాజిక మాధ్యమాల్లో విద్వేషాలు రెచ్చగొట్టే వ్యాఖ్యలు, దుష్ప్రచారం, ఇతరుల మనోభావాలు దెబ్బతీసే విధమైన పోస్టులు పెట్టేవారి పై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని పట్టణ ఎస్ఐ ఎస్ రాజశేఖర్ ప్రకటనలో తెలిపారు. రాజకీయంగాను, కుల, మత, ప్రాంతీయం గాను ప్రజల భద్రతకు, శాంతిభద్రతలకు విఘాతం కలిగించేవిగా ఉన్న వాటిని సామాజిక మాధ్యమాలలో షేర్ చేసిన చట్టప్రకారం తీవ్రమైన చర్యలు ఉంటాయన్నారు. సామాజిక మాధ్యమాలైన ఫేస్ బుక్ ట్విట్టర్, ఇంస్టాగ్రామ్, వాట్సప్ గ్రూపులలో ఇతరులకు ఇబ్బంది కలిగే విధంగా, ఒక వర్గానికి కించపరిచే విధంగా ఉన్న, తమకు తెలియని వీడియోలు, ఫోటోలు పోస్టులు చేసిన, వాటిని ఇతరులకు ఫార్వర్డ్ చేసిన ఆ గ్రూపు అడ్మిన్ నీ బాధ్యుడిగా చేస్తూ, ఫార్వర్డ్ చేసిన వారిపైన కేసులు నమోదు చేయ బడుతాయని తెలిపారు. సామాజిక మధ్యమాలను మంచి పనులకు తప్ప వేరే రకంగా వినియోగించే వాళ్లపైన ప్రత్యేకంగ నిఘా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. సోషల్ మీడియాలో ఇతరులు పెట్టిన పోస్టులను ఫార్వర్డ్ చేసేవారు గమనించి, పోస్టులను ఫార్వర్డ్ చేయాలని సూచించారు.

# మొదటి రోజే విద్యార్థులకు పుస్తకాల పంపిణీ

టైమ్స్ ఆఫ్ వార్త- మాక్లూర్

విద్యా సంవత్సరం ప్రారంభం కావడంతో, ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు మొదటిరోజే పాఠ్యపుస్తకాలు పంపిణీ చేశారు.మాక్లూర్ నూతన పాఠశాల నిర్మాణం పూర్తి కాకపోవడంతో, మండల కేంద్రం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో, జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు చదువుతున్నారు. వీరికి నిజామాబాద్ మార్కెట్ డైరెక్టర్ వెంకటేశ్వర్ రావు పాఠ్యపుస్తకాలు, నోట్ బుక్కులు ప్రభుత్వం ఉచితంగా అందిస్తున్నందున గురువారం అందించారు. ఈ సందర్భముగా మాట్లాడుతూ, పాఠశాల ప్రారంభం మొదటిరోజు ప్రభుత్వం విద్యార్థులు పుస్తకాలు అందించడం వలన సరియైన బోధన అందుతుందన్నారు. ఈ కారక్రమంలో వీరితోపాటు పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# బిక్కనూర్ మండల ప్రజల వాహనాలకు టోల్ మినహాయింపు



టైమ్స్ ఆఫ్ వార్త -బిక్కనూర్

బిక్కనూరు మండలంలో ని గ్రామాల వాహనదారులు భిక్కనూర్ టోల్ ప్లాజావద్ద మండలాల వాహనదారులకు మినహాయింపు ఇస్తున్నట్లు టోల్ ప్లాజా యజమాన్యం అంగీకరించారు. వాహనదా రులు వారి యొక్క ఆధార్ కార్డు చూపిస్తే సరిపోతుందని తెలిపారు. వాహనానికి సంబంధించిన డాక్యుమెంట్స్ టోల్ ప్లాజా సిబ్బందికి అందజేస్తే వారికి మినహా యింపుఉంటుందని తెలిపారు. ఇట్టి విషయంలో మండల ప్రజలు రోడ్డుపై వచ్చి ధర్నాలు చేస్తే గాని రాస్తారోకోలు చేస్తే గాని వారిపై చట్టరీత్యాచర్యలు తీసుకోబడుతుంద ని సీఐ, సంపత్ కుమార్ తెలిపారు.

since 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com



# నిధులు మంజూరైనా పనులలో జాప్యం ఎందుకు..

## ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

టైమ్స్ ఆఫ్ వార్త- కూకట్ పల్లి



కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఫతేనగర్ డివిజన్లోని వివిధ అభివృద్ధి కార్యక్రమాలపై కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహిం చారు.. ముందుగా భరత్ నగర్ నాళా పనులు పరిశీలించి కాలనీవాసుల సమస్యలు అడిగి తెలుసుకు న్నారు. ఈ సందర్భంగా నాలా పనుల్లో జాప్యం లేకుండా ఇక్కడ కాలనీవాసులు ఎటువంటి ఇబ్బంది లేకుండా ఉన్న స్థలంలోనే నాలా విస్తరణ పనులు చేపట్టాలని అవసరమైతే కుడి పక్కన ఉన్న స్థలాన్ని సేకరించి పనులు చేపట్టాలి కానీ ప్రజల్ని ఇబ్బంది పెట్టవద్దని అధికారు లకు గట్టి సూచన చేశారు. పనులు కూడా త్వరగా పూర్తి చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు... అనంతరం ఫతేనగర్ లోని ప్రధాన సమస్య అయిన ఫ్లై ఓవర్ వద్ద పాదయాత్ర నిర్వహిస్తూ స్థానికంగా ఉన్న ప్రజలను సమస్యలు అడుగుతూ ముందుకు సాగారు.. అలాగే నిరుపేదలు ఎక్కువగా ఉండటం కారణంగా వారికి టీ.డి.ఆర్ కాకుండా మార్కెట్ వ్యాల్యూకు అధికంగా నష్టపరిహారం అందించాలని కోరారు.. ఆనాడు బాలానగర్ ఫ్లైఓవర్ నిర్మాణంలో ఈ విధంగానే చేసామని గుర్తు చేశారు...అనంతరం ఫతేనగర్ వార్డ్ ఆఫీసు నందు అన్ని విభాగాల అధికారులు అసోసియేషన్ సభ్యులతో ఏర్పరచిన సమావేశంలో పాల్గొని వినతులు స్వీకరించారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిధులు మంజూరైన కూడా కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న నిర్లక్ష్య ధోరణి తో ఫతేనగర్ ఫ్లైఓవర్ పనులు ముందుకు సాగడం లేదని ప్రజలకు ఉపయోగపడే పనులు చేయడానికి ఎందుకు జాప్యం చేస్తున్నారో అర్థం కావడం లేదన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో బాలనగర్ ఫ్లైఓవర్‌ను త్వరగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొచ్చామని అలాగే ముస్లిం, హిందూ స్మశానవాటికలు పనులు పెండింగ్లో ఉన్నవి పూర్తి చేయాలని.. ఎక్కడెక్కడ నాళా లు, రోడ్ల మరమ్మత్తులు ఉన్నాయో త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులు ఆదేశాలు జారీ చేశారు... ఈ సందర్భంగా ఫతేనగర్ లో నిర్మించిన ఎస్ టి పి ప్లాంట్ ద్వారా నాళాలో మురి కి నీరు పారకుండా మూసీ నదిలోకి మంచినీరు పోతుందని.. ఎస్టిపి ప్లాంట్లు కూకట్పల్లి నియోజకవర్గంలో ఇప్పటికే దాదాపు మూడు పూర్తి కావచ్చాయని ..ఆనాడు అప్పటి మంత్రిగా ఉన్న కేటీఆర్ చొరవతో ఈ పనులు పూర్తి చేసుకోగలిగామని.. ఇలా ప్రజలకు ఉపయోగపడే మౌలిక సదుపాయాలకు ఎక్కడ ఇబ్బంది లేకుండా బిఆర్ఎస్ ప్రభుత్వం నాటి ముఖ్యమంత్రి కేసీఆర్ ముందుకు సాగేవారని..నిధులు మంజూరైనా అభివృద్ధికి ఆమడ దూరంలో కాంగ్రెస్ ప్రభుత్వం నిలుస్తోందని.. ఫతేనగర్ ఫ్లైఓవర్ పనులు జాప్యం చేస్తే ప్రజలకండగా నిలబడడానికి ధర్నా చేయాల్సి వస్తుందని హెచ్చరించారు.. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్, అన్ని విభాగాల అధికారులు బి ఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు..

# ఆలయ వద్ద ఏర్పాట్లు చేయాలి..



టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్

బోనాల పండుగను పురస్కరించుకొని బోధన్ పట్టణం మహాలక్ష్మీ ఆలయం వద్ద ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని గురువారం మహాలక్ష్మి ట్రస్ట్ అభివృద్ధి కమిటీ సభ్యులు మున్సిపల్ కమిషనర్ ను కలిసి వినతి పత్రం అందజేశారు. ఆషాడమాసం పురస్కరించుకొని నేటి నుండి వచ్చే నెల 14వరకు శ్రీ మహాలక్ష్మి అమ్మవారి దేవాలయానికి భక్తులు పెద్ద సంఖ్యలో మొక్కులు తీర్చుకుంటారని కమిషనర్ కు వివరించారు.అమ్మవారి ఆలయానికి వెళ్లే దారుల్లో మురికి కాలువలు శుభ్రపరచాలని,ఆలయం వద్ద మొరం వేయించాలి కోరారు. ఆలయం వద్ద మూడు రోజుల పాటు పండుగ నిర్వహిస్తారని వివరించారు.ఈ కార్యక్రమంలో ట్రస్ట్ ప్రధాన కార్యదర్శి బీర్కూర్ శంకర్, కోశాధికారి గమర పేట శ్రీను,కులస్తులు బీర్కూర్ అజయ్,కమల శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# ఫ్యాబ్రికేషన్ కార్మికులకు రావలసిన వేతనం ఇప్పించిన అవార్డు గ్రహీత రవి

టైమ్స్ ఆఫ్ వార్త- కూకట్ పల్లి



కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని దూలపల్లి ఇండస్ట్రీ ఏరియాలో "ఫ్యాబ్రికేషన్ వర్క్ షాప్" లో ఓనర్ కిషోర్ దగ్గర అమరేందర్ కుమార్, డీజే, మంతోష్, ముగ్గురు కార్మికులు ఫ్యాబ్రికేషన్ వర్క్ షాప్ లో గత కొన్ని సంవత్సరల నుంచి ఫ్యాబ్రికేషన్ ఓనర్ కిషోర్ దగ్గర చేసేవారు... కొన్ని అనివార్య కారణాలవల్ల వేతనం ఇవ్వకుండా నిర్లక్ష్యం వహిస్తూ ఫ్యాబ్రికేషన్ వర్క్ మానేయడం జరిగింది.. మొత్తం ముగ్గురికి కలిపి రావాల్సిన వేతనం 70,000/- వేల రూపాయలు ఇవ్వాల్సి ఉండగా పలుమార్లు ఫ్యాబ్రికేషన్ ఓనర్ కిషోర్ ను ఎంత అడిగినా నిర్లక్ష్యం వహిస్తూ పట్టించుకోకపోవడంతో విసుగు చెందిన కార్మికులు అమరేందర్ కుమార్, డీజే, మంతోష్, తమకు తెలిసిన తోటి కార్మికుల ద్వారా మనకు ఎవరైతే న్యాయం చేస్తారో అని తెలుసుకొని, బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవి గురించి తెలుసుకొని తన కార్యాలయం వద్దకు వచ్చి తమకు జరిగిన అన్యాయం గురించి వివరించారు.. వెంటనే స్పందించిన కార్మిక నాయకుడు రవి.. హుటాహుటిన ఫ్యాబ్రికేషన్ వర్క్ షాప్ దగ్గరికి వెళ్లి ఓనర్ కిషోర్ తో పలుమార్లు చర్చించి కార్మికులు ముగ్గురికి కలిపి మొత్తం రావాల్సిన వేతనం, 70,000/- వేల రూపాయలు ఇప్పించడం జరిగింది... ఫ్యాబ్రికేషన్ కార్మికులు మాట్లాడుతూ మాకు న్యాయం చేసిన రవి కి ప్రత్యేక ధన్యవాదాలు, తెలియజేశారు... ఈ కార్యక్రమంలో అనిల్, సుదర్శన్, జగన్, కిరణ్, తదితరులు పాల్గొన్నారు..

# హౌసింగ్ బోర్డ్ స్థలాలు అమ్మిన నిధుల్లో అభివృద్ధికి కొంతైనా కేటాయించండి..

## ఎమ్మెల్యే కృష్ణారావు..

టైమ్స్ ఆఫ్ వార్త- కూకట్ పల్లి

కూకట్ పల్లి నియోజకవర్గం హౌసింగ్ బోర్డ్ లోని స్థలాలు అమ్మడం ద్వారా 142 కోట్ల రూపాయలు వచ్చాయని ఈ నిధుల్లో కనీసం కొంతైనా కూకట్పల్లి నియోజకవర్గం అభివృద్ధికి కేటాయించాలని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు.. ఏనాడు కూడా ప్రజలకు ఉపయోగపడే విధంగానే ముందుకు వెళ్లాం కానీ ఇలా స్థలాలు అమ్మి సొమ్ము చేసుకోలేదని గుర్తు చేశారు.. కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అరాచక పాలన ప్రజలు గమనిస్తున్నారని అన్నారు .ఏదైనా ఖాళీ స్థలం ఉంటే ప్రజలకు ఉపయోగపడే పార్కులు కానీ కమ్యూనిటీ హాల్స్ లేదా స్మశానవాటికలు.. బడులు ,గుడులు, చర్చ్,మసీదు , క్రీడా ప్రాంగణాలుగా తీర్చిదిద్దేవారమని కానీ నేడు ప్రజల గురించి ఆలోచన కాంగ్రెస్ ప్రభుత్వానికి లేదని ధ్వజమెత్తారు, అందువలనే ఇలా స్థలాలు అమ్మి సొమ్ము చేసుకోవడం తప్ప ప్రజల గురించి ఆలోచన లేకపోవడాన్ని విచారం వ్యక్తం చేశారు, కనీసం హౌసింగ్ బోర్డ్ ద్వారా వచ్చిన ఈ 142 కోట్ల రూపాయల్లో కొంతైనా ప్రజలకు ఉపయోగపడే విధంగా నియోజకవర్గానికి కేటాయించాలని కోరారు, ఎప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినా హైద్రాబాద్ లోఈ విధంగానే స్థలాలు అమ్ముకోవడం సొమ్ము చేసుకోవడం తప్ప మంచి చేయాలని ఆలోచన ఉండదని, ఆనాడు కాంగ్రెస్ మంత్రి కూడా ఈ విధంగానే హౌసింగ్ బోర్డ్స్ స్థలాలమ్మి 3000 కోట్ల రూపాయలు సొమ్ము సేకరించారని బి ఆర్ఎస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఈ స్థలాలన్నీ కాపాడుకుంటూ వచ్చామని మళ్లీ తిరిగి ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అమ్మడం మొదలు పెట్టారని తెలిపారు...



# గురుకుల మహిళా డిగ్రీ కళాశాలలో దరఖాస్తులకు ఆహ్వానం..

## ప్రిన్సిపాల్ సి.శోభారాణి

టైమ్స్ ఆఫ్ వార్త - సదాశివనగర్

సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాలలో అడ్మిషన్లకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి. శోభారాణి శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు . సదాశివనగర్ మండలంలోని మర్కల్ క్రాస్ రోడ్ వద్ద గల సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాలలో 2025-26 విద్యా సంవత్సరానికి గాను బి.ఎ, బి.కాం, బి.ఎస్సీ మొదటి సంవత్సరం డిగ్రీ కోర్సులో(ఇంగ్లీష్ మీడియం) ప్రవేశాల కోసం అర్హత కలిగిన ఎస్. సి.మహిళా అభ్యర్థుల నుండి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు. డిగ్రీ మొదటి సంవత్సరం అడ్మిషన్ కోసం మహిళా అభ్యర్థులు తెలంగాణ ఇంటర్మీడియెట్ బోర్డ్ లేదా ఇతర గుర్తింపు పొందిన బోర్డుల ద్వారా నిర్వహింపబడిన ఇంటర్మీడియట్(10o2) పరీక్ష 2025లో ఉత్తీర్ణత పొంది ఉండాలి.కళాశాలలో బిఏ లో హిస్టరీ, ఎకనామిక్స్, పొలిటికల్ సైన్స్, బి. కాంలో కంప్యూటర్ అప్లికేషన్స్, బిజినెస్ ఎనలిటిక్స్, బి.ఎస్సీలో ఎం.పి.సి, ఎం.పి.సి.ఎస్, ఎం.ఎస్.డి.ఎస్, ఎం.బి.జె డ్.సి, బి. జెడ్.సి కోర్సులు అందుబాటులో ఉన్నాయని కాగా ఛాయిస్ బేస్డ్ క్రెడిట్ సిస్టం కింద ఉపాధి అవకాశాలు గల కోర్సులను సైతం ఎంపిక చేసుకోవచ్చని ప్రిన్సిపాల్ తెలిపారు. అభ్యర్థులు దరఖాస్తునకు పదవ తరగతి మార్కుల మెమో (అటెస్టెడ్), ఇంటర్మీడియెట్ మార్కుల మెమో (అటెస్టెడ్), అదేవిధంగా జనవరి 1,2025 తర్వాత తహసీల్దార్చే పొందిన ఆదాయ, కుల ధ్రువీకరణపత్రంలు, ఐదు పాస్ పోర్ట్ సైజ్ ఫోటోలు జతపరిచి 23 జూన్ 2025 సాయంత్రం 4 గంటల లోగా కళాశాలలో అందజేయాలన్నారు. అడ్మిషన్లు పూర్తిగా మెరిట్ ప్రాతిపదికన, రూల్ ఆఫ్ రిజర్వేషన్ ను అనుసరించి ఇవ్వబడుతాయన్నారు. కాగా ఎస్ సి. కేటగిరి కి సంబంధించిన ఏభై శాతం వరకు సీట్లు ఖాళీగా ఉన్నాయి. కావున ఎస్. సి. మహిళా విద్యార్థులు డిగ్రీ లో మొదటి సంవత్సరం లో ప్రవేశం పొందడం కోసం దోస్త్ లో రిజిస్ట్రేషన్ చేసుకొని, రిజిస్ట్రేషన్ ఐ. డి. తో పాటు సంబంధిత ఒరిజినల్ జిరాక్స్ సర్టిఫికెట్స్ తీసుకొని 13-06-2025 తేదీ నుండి 22-06-2025 వరకు కళాశాలకు వచ్చి అడ్మిషన్ పొందవల్సిందిగా కోరడమైనది. సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాసంస్థలు నాణ్యమైన విద్యనందిస్తున్నాయని అడ్మిషన్ పొందిన విద్యార్థికి ఉచిత పౌష్టికాహారం, వసతి, పుస్తకాలు, స్టేషనరీ, దుస్తులు సొసైటీ సమకూరుస్తుందని, డిగ్రీ అనంతరం ప్లేస్మెంట్ అవకాశాలు కూడా కల్పిస్తున్నామని విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ప్రిన్సిపాల్ తెలిపారు.

# ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులను చేర్పించాలి

## జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్

టైమ్స్ ఆఫ్ వార్త - సదాశివనగర్



ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన, గుణాత్మక విద్య అందిస్తున్నామని తల్లిదండ్రులు, విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలలోనే చేర్పించాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ అన్నారు. సదాశివనగర్ మండలం అడ్లూర్ ఎల్లారెడ్డి హరిజనవాడ ప్రాథమిక పాఠశాలలో జరిగిన పేరెంట్స్ మీటింగ్ లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ప్రభుత్వ పథకాలు ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మధ్యాహ్న భోజన పథకం, రెండు జతల యూనిఫారంలు, పాఠ్యపుస్తకాలు, నోట్ పుస్తకాలు అందిస్తున్నామని ఆయన తెలిపారు. దాతల సహకారంతో పాఠశాలలో రంగులు వేయించడం పూర్తి చేయడం జరిగిందని, సామాజిక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడంలో గ్రామాన్ని ఆదర్శంగా తీసుకోవాలని ఆయన పేర్కొన్నారు. విద్యార్థులకు యూనిఫామ్స్, పాఠ్యపు స్తకాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి రాజు, ప్రముఖ శాస్త్రవేత్త ఎల్లారెడ్డి, మండల స్పెషల్ ఆఫీసర్,మండల విద్యాధికారి యోసేఫ్, జిల్లా అకాడమిక్ మానిటరింగ్ అధికారి వేణుగోపాల్, వయోజన విద్య ప్రాజెక్ట్ అధికారి వెంకటేశ్వర రావు , గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# నూతన మంత్రులను కలిసిన మానాల మోహన్ రెడ్డి

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

నూతనంగా నియమితులైన తెలంగాణ రాష్ట్ర మంత్రులను రాష్ట్ర సహకార యూనియన్ లిమిటెడ్ చైర్మన్, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు మానాల మోహన్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఇటీవల నూతనంగా మంత్రులుగా నియమితులైన గడ్డం వివేక్ మైనింగ్, కార్మిక శాఖ మంత్రిని, వాకిటి శ్రీహరి క్రీడలు, యువజన పశుసంవర్ధన మంత్రిని, అడ్లూరి లక్ష్మణ్ ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ శాఖ మంత్రిని రాష్ట్ర సహకార యూనియన్ లిమిటెడ్ చైర్మన్, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు మానాల మోహన్ రెడ్డి కలిసి వారిని సన్మానించారు.





# కీలక ఖనిజాల ఉత్పత్తి రంగంలో సింగరేణి తొలి అడుగు

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-



సింగరేణి సంస్థ కీలక ఖనిజాల రంగంలోకి అడుగుపెడుతున్న నేపథ్యంలో భువనేశ్వర్ లో గురువారం ప్రముఖ పరిశోధన సంస్థ సిఎస్ఐఆర్ (కౌన్సిల్ ఆఫ్ సైంటిఫిక్ అండ్ ఇండస్ట్రియల్ రీసెర్చ్) దాని అనుబంధ సంస్థ అయిన ఇన్స్టిట్యూట్ ఆఫ్ మినరల్స్ అండ్ మెటీరియల్స్ టెక్నాలజీతో ఉమ్మడి ప్రయోజన అవగాహన ఒప్పందం కుదుర్చుకుంది. సింగరేణి కీలక ఖనిజాల రంగంలోకి ప్రవేశించడానికి ఇది తొలిమెట్టుగా భావిస్తున్నారు. ఒడిశా రాజధాని భువనేశ్వర్ లో నీతి ఆయోగ్ సభ్యులు, డిఆర్డిఓ మాజీ డైరెక్టర్ జనరల్, పద్మ భూషణ్ వీకే సారస్వత్ సమక్షంలో జరిగిన ఒప్పంద సమావేశంలో సింగరేణి సిఎండి ఎన్ బలరామ్, సిఎస్ఐఆర్-ఐఎంఎంటి డైరెక్టర్ డాక్టర్ రామానుజ్ నారాయణ్ ఇంకా ఇరు సంస్థల ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సింగరేణి సీఎండి ఎన్ బలరాం మాట్లాడుతూ, సింగరేణి సంస్థ తన వ్యాపార విస్తరణ చర్యల్లో భాగంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సూచనల మేరకు కీలక ఖనిజాల రంగంలోకి సైతం అడుగు పెట్టాలని నిర్ణయించిందని, ఈ నేపథ్యంలో ఈ ఒప్పందం ఎంతో ప్రాధాన్యతను సంతరించుకుందని తెలిపారు. సింగరేణి సంస్థ గనులలో, సింగరేణి ప్రాంతాల్లో ఉన్న వివిధ రకాల కీలక ఖనిజాల ఉనికి అన్వేషణ, ఉత్పత్తిలో ఆధునిక సాంకేతిక పరిజ్ఞాన వినియోగం, సహకారం కోసం ఉమ్మడి భాగస్వామ్య పద్ధతిలో ఈ ఒప్పందాన్ని కుదుర్చుకున్నట్లు వివరించారు. సింగరేణి సంస్థ తాను చేపట్టదలచిన కీలక ఖనిజాల ఉత్పత్తిపై ఇచ్చే సూచనలకు అనుగుణంగా సిఎస్ఐఆర్ దాని అనుబంధ సంస్థ అయిన ఇన్స్టిట్యూట్ ఆఫ్ మినరల్స్ అండ్ మెటీరియల్స్ టెక్నాలజీ, భువనేశ్వర్ వారు పూర్తిస్థాయి సాంకేతిక సహకారాన్ని అందించనున్నారని, ఉత్పత్తి సమయంలో పూర్తి పర్యావరణహిత సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించాలని సైతం ఒప్పందంలో పొందుపరచడం జరిగిందన్నారు. సింగరేణి ఓపెన్ కాస్ట్ గనులలో కొన్నింటిలో రేర్ ఎర్త్ ఎలిమెంట్స్ ఉన్నట్లు ప్రాథమికంగా నిర్ధారించబడిందని, అలాగే సింగరేణి థర్మల్ విద్యుత్ కేంద్రం నుండి విద్యుత్ ఉత్పత్తి సందర్భంగా విడుదల అయ్యే ఫ్లై యాష్ లో సైతం వీటిని కనుగొనడం జరిగిందని తెలిపారు. అదేవిధంగా మణుగూరుకు సమీపంలోని దుర్గం గుట్ట బ్లాకులో సగటున 266.21 పీపీఎం స్థాయిలో రేర్ ఎర్త్ ఎలిమెంట్స్ ఉన్నట్లు జియోలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా వారు శాంపిల్స్ తో నిర్ధారించారని తెలిపారు. ఈ నేపథ్యంలో సింగరేణి సంస్థ తన వద్ద లభ్యమవుతున్న రేర్ ఎర్త్ ఎలిమెంట్స్ నుండి కీలక ఖనిజాల ఉత్పత్తికి సంసిద్ధమైందని, ఇప్పటికే ఐఎంఎంటి ప్రాథమిక పరిశీలనలో ఫ్లై యాష్, బొగ్గు, సీన్ క్లేలలో రేర్ ఎర్త్ ఎలిమెంట్స్ ఉన్నట్లు నిర్ధారించబడిందని, దీనికి కొనసాగింపుగా ఐఎంఎంటితో ఒప్పందం కుదుర్చుకున్నామన్నారు. సింగరేణి ప్రాంతంలో 14 రకాల ఖనిజాల ఉనికి కనుగొనబడిందని, వీటిలో లాంథనం, సీరియమ్, ప్రసియోడీమియం వంటి 6 రకాల లైట్ రేర్ ఎర్త్ ఎలిమెంట్స్, అలాగే ఇట్రియం, స్కాండియం, డిస్ప్రోజియం వంటి 8 రకాల హెవీ రేర్ ఎర్త్ ఎలిమెంట్స్ ఉనికిని కనుగొన్నామని, వీటిపై ఇంకా సంపూర్ణ పరిశీలన, విశ్లేషణ, ఉత్పత్తి ప్రక్రియ వంటి అంశాలను ఐఎంఎంటి సంస్థ ద్వారా నిర్వహించడం జరుగుతుందని వివరించారు. అదేవిధంగా ఆస్ట్రేలియాతో సైతం కీలక ఖనిజాల ఉత్పత్తికి సంబంధించి అవగాహనకు వచ్చామని, దీనిలో సైతం ఐఎంఎంటి సేవలు వినియోగించే అవకాశం ఉందన్నారు. కేంద్ర ప్రభుత్వం దేశీయంగా కీలక ఖనిజాల ఉత్పత్తి రంగానికి అధిక ప్రాధాన్యతనిస్తున్న నేపథ్యంలో సింగరేణి సంస్థ కూడా తన వంతుగా కొన్ని బ్లాకులను చేపట్టడానికి సర్వసన్నద్ధమై ఉందని తెలియజేశారు. సిఎస్ఐఆర్ - ఐఎంఎంటి డైరెక్టర్ రామానుజ్ నారాయణ్ మాట్లాడుతూ, సింగరేణితో కుదిరిన ఈ ఒప్పందం ఒక గొప్ప లక్ష్య సాధనకు శ్రీకారం అని తెలిపారు. ఒప్పంద పత్రాలపై సిఎస్ఐఆర్ - ఐఎంఎంటి చీఫ్ సైంటిస్ట్, హైడ్రో, ఎలక్ట్రో మెటలర్జీ శాఖ హెడ్ డాక్టర్ కాళీ సంజయ్, సింగరేణి సంస్థ నుండి జనరల్ మేనేజర్ ఎక్స్ప్లోరేషన్ బి శ్రీనివాస్, జనరల్ మేనేజర్ బీడీ అండ్ ఎస్పి వి రామదాసు సంతకాలు చేశారు. ఈ కార్యక్రమంలో సింగరేణి డైరెక్టర్ ఆపరేషన్స్ ఎల్వి సూర్యనారాయణ, నైనీ జీఎం సుజయ్ మజుందార్ లు పాల్గొన్నారు.

# వ్యాయామ విద్య మూల్యాంకన సబ్జెక్టుగా అమలు చేయాలి

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ స్పోర్ట్స్

కెప్టెన్ డాక్టర్ ఎల్. పాండు రంగారెడ్డి హెడ్ సి టి ఎస్ వారికి పేట టీ ఎస్ రాష్ట్ర శాఖ ప్రధాన కార్యదర్శి కృష్ణమూర్తి ఆధ్వర్యంలో వ్యాయామ విద్య తప్పనిసరి మూల్యాంకన సబ్జెక్టుగా పెట్టాలని వినతి పత్రం అందజేశారు. ఈనెల 9 నుంచి 11 వరకు డాక్టర్ మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి సంస్థ, తెలంగాణ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రమోషన్ ఆఫ్ స్పోర్ట్స్ కల్చర్ ఇన్ స్కూల్స్ అండ్ కాలేజెస్ శిక్షణ కార్యక్రమంలో రాష్ట్ర విద్యశాఖ నుంచి 16 మంది, రాష్ట్ర జూనియర్ కాలేజ్ ల నుంచి 5 మంది, గురుకులాల నుంచి 10 మంది ఫిజికల్ డైరెక్టర్లకు శిక్షణ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కెప్టెన్ డాక్టర్ ఎల్. పాండు రంగారెడ్డి హెడ్ సి టి ఎస్ వారికి పేట రాష్ట్ర శాఖ ప్రధాన కార్యదర్శి కృష్ణమూర్తి ఆధ్వర్యంలో వ్యాయామ విద్య తప్పనిసరి మూల్యాంకన సబ్జెక్టుగా పెట్టాలని వినతి పత్రం అందజేసినట్లు జిల్లా వ్యాయామ ఉపాధ్యాయ సంఘం అధ్యక్షుడు టీ. విద్యాసాగర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి బి. మల్లేష్ గౌడ్ తెలిపారు. ఈ సందర్భంగా కెప్టెన్ డాక్టర్ ఎల్. పాండు రంగారెడ్డి మాట్లాడుతూ వ్యాయమ విద్యను తప్పనిసరి మూల్యాంకన సబ్జెక్టుగా పెట్టాలని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి లేక ద్వారా ప్రపోజల్ పంపుతామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర జూనియర్ కాలేజ్ అసోసియేషన్ అధ్యక్షుడు లక్ష్మయ్య, ప్రధాన కార్యదర్శి పర్వతాల గౌడ్, నిజామాబాద్ జిల్లా ప్రతినిధిగా ఫిజికల్ డైరెక్టర్ మర్కంటి గంగా మోహన్, ఇతర జిల్లాలకు చెందిన ఫిజికల్ డైరెక్టర్స్ డాక్టర్ స్టాలిన్ బాబు, డాక్టర్ వెంకటేశ్వర్లు రూపేందర్, జక్కయ్య, ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.




TIMES OF VARTHA (13-06-2025)madkma_nelgiri main pages (13-02).qxd 6/13/2025 6:13 AM Page 6



# గగన విషాదం..

## మొదటి పేజీ తరువాయి

'23వ రన్‌వే నుంచి బయలుదేరిన విమానం కొద్దిసేపటికే ఎయిర్‌పోర్ట్ వెలుపల జనావాసాలపై కూలిపోయింది. సంఘటనా స్థలం నుంచి పెద్ద ఎత్తున పొగలు వ్యాపించాయి' అని డీజీసీఏ వర్గాలు తెలిపాయి. కూలడానికి ముందు విమానం ప్రమాద సంకేతంగా 'మేడే కాల్' జారీ చేసింది. ఆ తర్వాత ఏటీసీతో సంబంధాలు తెగిపోయాయి. ప్రమాద కారణాలపై అధికారులు దర్యాప్తు ప్రారంభించారు. పౌర విమానయాన డైరెక్టర్ జనరల్ (డీజీసీఏ), ఎయిర్‌క్రాఫ్ట్ యాక్సిడెంట్ ఇన్వెస్టిగేషన్ బ్యూరో (ఏఏఐబీ) విచారణ చేపట్టాయి. పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు, కేంద్ర హోం మంత్రి అమిత్ షా హుటాహుటిన అహ్మదాబాద్ చేరుకొని పరిస్థితిని సమీక్షించారు. ప్రమాద నేపథ్యంలో అహ్మదాబాద్ ఎయిర్‌పోర్టులో విమానాల రాకపోకలను తాత్కాలికంగా కొంతసేపు నిలిపివేశారు. విమానం 174 నాట్స్ వేగంతో ప్రయాణిస్తూ 625 అడుగుల (190.5 మీటర్లు) ఎత్తులో సిగల్స్ కోల్పోయి వేగంగా కిందికి పడిపోయింది. వీటీ-ఏఎన్‌బీ రిజిస్ట్రేషన్ కలిగిన ఈ విమానాన్ని 2014లో ఎయిర్ ఇండియాకు సరఫరా చేశారు. ప్రపంచంలో గతంలో బోయింగ్ 787 విమానాలు ప్రమాదానికి గురైన దాఖలాలేవీ లేవు. ఈ మోడల్ విమానాలకు భద్రతా పరంగా మంచి రికార్డు ఉంది. ఎయిర్ ఇండియా నడుపుతున్న 27 బోయింగ్ 787-8 డ్రీమ్‌లైనర్స్ జెట్లలో ఇది ఒకటి. ప్రమాదానికి గురవడానికి ముందు ఈ విమానం న్యూఢిల్లీ నుంచి అహ్మదాబాద్‌కు వచ్చింది. గడిచిన నాలుగు దశాబ్దాల కాలంలో ఎయిర్ ఇండియా విమానం భారీ ప్రమాదానికి గురవడం ఇదే మొదటిసారి. కాగా విమాన ప్రమాదం జరిగిన తర్వాత సుమారు 150 మంది సిబ్బంది సహాయక చర్యలు చేపట్టారని సీఆర్‌పీఎఫ్ తెలిపింది. మరోవైపు పశ్చిమ రైల్వే తన రక్షణ దళాన్ని, వైద్య బృందాలను ఘటనా స్థలానికి తరలించింది. సబర్మతిలోని డివిజనల్ రైల్వే ఆస్పత్రి, సబర్మతి వర్క్‌షాప్, వత్వా, అహ్మదాబాద్ నుంచి వైద్యులు, సిబ్బందితో పాటు ఏడు అంబులెన్సులను కూడా పంపారు. అహ్మదాబాద్ నుంచి అదనపు రైళ్లను కూడా నడుపుతున్నారు. ప్రమాదంలో మరణించిన వారి మృతదేహాలను ఆస్పత్రులకు తరలిస్తున్నారని రాయిటర్స్ వార్తా సంస్థ తెలిపింది. ముఖ్యమంత్రి భూపేంద్ర పటేల్



ఆసార్వా సివిల్ ఆస్పత్రికి చేరుకొని క్షతగాత్రులకు అందుతున్న వైద్య సేవలపై ఆరా తీశారు. సంతాప సూచకంగా ఎయిర్ ఇండియా, ఎయిర్ ఇండియా ఎక్స్‌ప్రెస్‌కు చెందిన ఇన్‌స్టాగ్రామ్, ఎక్స్ హ్యాండిల్స్‌లో నలుపు, నలుపు తెలుపు చిత్రాలను ఉపయోగించారు. తీవ్రంగా కాలిపోయిన మృతదేహాలను తీసుకొస్తున్నారని, వాటిలో కొన్ని గుర్తు పట్టడానికి కూడా వీలులేకుండా ఉన్నాయని అహ్మదాబాద్ సివిల్ ఆస్పత్రి ట్రూమా సెంటర్ తెలిపింది. బతికి బయటపడిన వారి పరిస్థితి కూడా ఆందోళనకరంగా ఉన్నదని, తీవ్ర గాయాలతో స్పృహ లేకుండా ఉన్నారని ఆస్పత్రి ప్రాంగణంలో ఉన్న ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ కిడ్నీ డిసీజస్ అండ్ రిసెర్చ్ సెంటర్ డైరెక్టర్ డాక్టర్ ప్రంజల్ మోడీ చెప్పారు. 'రోగులలో చాలా మందికి తీవ్ర గాయాలయ్యాయి. వారిని గుర్తించే పరిస్థితి కూడా లేదు. ముఖాలు మాడిపోయాయి. చర్మం చాలా వరకూ కాలిపోయింది. వారు స్పృహలో లేరు. వారిని బతికించేందుకు తీవ్రంగా ప్రయత్నిస్తున్నాం' అని ఆయన తెలిపాశారు. కొందరి శరీరాలపై ఇప్పటికీ సీట్‌బెల్టులు ఉన్నాయని అంటూ అలాంటప్పుడు వారి జేబులు ఎలా వెతకగలం అని అన్నారు. ఇదిలావుండగా ఆనంద్ వంటి సమీప జిల్లాలు, గుజరాత్‌లోని ఇతర ప్రాంతాల నుంచి వచ్చిన బంధువులు ఆస్పత్రి వద్ద ఆత్రుతగా ఎదురు చూస్తూ తమ వారి క్షేమ సమాచారాన్ని తెలుసుకునే ప్రయత్నం చేస్తున్నారు. తన సోదరుడు స్వప్నిల్ సోనీ, అతని భార్య యోగా, వదిన ఆల్పా సోనీ కూడా విమానంలో ఉన్నారని అహ్మదాబాద్‌కు చెందిన పారిశ్రామికవేత్త తృప్తి సోనీ చెప్పారు. ఆస్పత్రి వద్ద ఉన్నానని, ఇంకా ఏ సమాచారము తెలియలేదని ఆయన అన్నారు.

# పైవేటు మాన్పించి ప్రభుత్వ పాఠశాలలో పిల్లల్ని చేర్పించిన నెహ్రూ నగర్ సర్పంచ్

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



నిజాంబాద్ రూరల్ మండల్ నెహ్రూ నగర్ గ్రామ సర్పంచ్ అమానుల్లా ఖాన్ తన పిల్లలు ఇద్దరిని ప్రైవేటు పాఠశాలలో చదువు మాన్పించి సారంగాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చేర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, బోధన్ శాసనసభ్యుడు సుదర్శన్ రెడ్డి విద్యారంగ అభివృద్ధికి చేస్తున్న కృషి, సారంగాపూర్ పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థుల అభివృద్ధికి చేస్తున్న శ్రమ తనను ఆకర్షించాయని అందుకే తన పిల్లలను ఈ పాఠశాలలో చేర్పిస్తున్నానని ఆయన అన్నారు. తన కొడుకు షేక్ అల్తామస్ ను ఎనిమిదవ తరగతి ఇంగ్లీష్ మీడియంలో,హాతన కుమార్తె అక్సాఫీర్ దోస్ ను ఏడవ తరగతి ఇంగ్లీష్ మీడియంలో చేర్పించారు. తన పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చే నెహ్రూ నగర్ సర్పంచ్ ఆదర్శంగా నిలిచాడని ప్రధానోపాధ్యాయులు డాక్టర్ సల్ల సత్యనారాయణ అభినందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు శ్రీనివాస్ గౌడ్, రవికుమార్, సాదుల నరసయ్య, అనిల్ తదితరులు పాల్గొన్నారు. ఉపాధ్యాయులు గోపాల్, రాధాకృష్ణ, జావిద్, డాక్టర్ గంగాధర్, విద్యాసాగర్, ఘనపురం దేవేందర్, కృష్ణంరాజు, స్వరూప, సుజాత, అనిత, లలిత, శ్రీలత, కె. లలిత పాల్గొన్నారు. విద్యార్థులకు పాఠ్యపుస్తకాలను పంపిణీ చేశారు.

# ఎడపల్లి మండలంలో యూనిఫామ్స్ పంపిణీ

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి



ఎడపల్లి మండలంలో గురువారం విద్యార్థులకు యూనిఫామ్ పంపిణీ కార్యక్రమానికి మండల విద్యాధికారి గాలప్ప ముఖ్య అతిథిగా హాజరై పలు పాఠశాలల విద్యార్థులకు మొదటి విడత యూని ఫామ్‌లను పంపిణీ చేశారు. ఏఆర్పీ క్యాంప్ హైస్కూల్, ప్రైమరీ స్కూల్, ఉర్దూ ప్రైమరీ స్కూల్, జైతపూర్ ప్రైమరీస్కూల్, అలాగే ఎడపల్లిలోని ప్రైమరీ మరియు ఉర్దూ మీడియం స్కూళ్లలోని విద్యార్థులకు ఈ యూనిఫామ్‌లు అందించారు. ఈ పంపిణీ కార్యక్రమం విద్యార్థుల్లో ఎంతో ఆనందాన్ని నింపిందని, ప్రభుత్వ పథకాల ద్వారా విద్యార్థులకు అందుతున్న ఈ సహాయం వారి చదువుకు మరింత ప్రోత్సాహాన్ని ఇస్తుందని గాలప్ప అన్నారు. ఈ యూనిఫామ్ పంపిణీ కార్యక్రమం ద్వారా పేద విద్యార్థులకు ఎంతో ప్రయోజనం చేకూరుతుందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్టాఫ్ సీసీలు భాస్కర్, రషీద్, మధు, ఆర్. సాయిలు, ఏపీఎం కె. గంగారాం, అలాగే వోఏలు తదితరులు పాల్గొన్నారు.

# గణిత ల్యాబ్‌తో విద్యార్థులకు గణిత భయం దూరం : ఎన్ఆర్ఐ కృష్ణారెడ్డి

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

గత సంవత్సరం క్రితం ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఏఆర్పి క్యాంపులో నూతన గణిత ప్రయోగశాల ప్రారంభమైంది. అమెరికాలో నివాసముంటున్న ఆ పాఠశాల పూర్వ విద్యార్థి ఎడమ కంటి కృష్ణారెడ్డి, గణిత ల్యాబ్ ఏర్పాటుకు ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా అమెరికా నుండి వచ్చిన కృష్ణారెడ్డి ల్యాబ్‌ను సందర్శించారు. ఇది చాలా చక్కగా ఏర్పాటు చేయబండిందని ప్రశంసించారు. ఈ ల్యాబ్ ద్వారా విద్యార్థులలో గణితం పట్ల భయం తొలగిపోతుందని, అమూర్త భావనలు, సూత్రాలు ప్రత్యక్ష అనుభవం ద్వారా కళ్లకు కట్టినట్లు నేర్చుకుంటారని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ ల్యాబ్‌ను ఇంత చక్కగా తయారుచేసి, శిక్షణ ఇస్తున్న గణిత ఉపాధ్యాయులు సాయిలును, ఉపాధ్యాయ బృందాన్ని కృష్ణారెడ్డి అభినందించారు. ఈసందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు సురేందర్ మాట్లాడుతూ...గణిత ల్యాబ్ ఏర్పాటుకు ఆర్థిక సహాయం అందించినందుకు కృష్ణారెడ్డికి, వారి కుటుంబానికి తమ ఉపాధ్యాయ బృందం తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. తమ పాఠశాలలో పేద విద్యార్థులకు మరిన్ని మెరుగైన సదుపాయాలు కల్పించడానికి ఆర్థిక వనరులు అవసరమని, అట్టి వాటికి కృష్ణారెడ్డి సహృదయంతో సహాయం చేస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న



పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ, తాము చదివిన పాఠశాలకు ఏమిచ్చినా తక్కువేనని, విద్యార్థుల కనీస అవసరాలను తీర్చడానికి ఎప్పుడూ ముందుంటామని హామీ ఇచ్చారు. అవసరాలను తప్పకుండా తీరుస్తామని వారు స్పష్టం చేశారు. కృష్ణారెడ్డి కుటుంబానికి పాఠశాల తరపున చిన్న సన్మానం నిర్వహించారు..ఈ కార్యక్రమంలో ప్రధానో పాధ్యాయులు సురేందర్, గణిత ఉపాధ్యాయులు సాయిలు, ఉపాధ్యాయ బృందం, పూర్వ విద్యార్థులు, విద్యార్థులు, గ్రామ ప్రముఖులు పాల్గొన్నారు

# విద్యార్థులకు పుస్తకాల పంపిణీ...

టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్



విద్యా సంవత్సరం ప్రారంభం కావడంతో ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు పంపిణీ చేశారు. సాలుర మండలంలోని తగ్గెల్లి ప్రాథమికోన్నత పాఠశాలలో గురువారం తహసీల్దార్ శశి భూషణ్ విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు, రాత పుస్తకాలు పంపిణీ చేశారు. విద్యార్థులకు ప్రభుత్వం వీటిని ఉచితంగా అందజేస్తుంది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ధన్ రాజ్, గ్రామ పెద్దలు అశోక్, దేవరావు, విట్టల్, అంబదాస్, ఉపాధ్యాయులు అశోక్, కస్తూరి, హనుమాన్లు, విజయలక్ష్మి పాల్గొన్నారు.

# నదులలలా మారిన రహదారులు..

## ఖమ్మం టూ చింతకాని మెయిన్ రోడ్డు పరిస్థితి

### కొండా గోపి చింతకాని మండల బిజెపి అధ్యక్షులు

టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని



ఖమ్మం జిల్లా మధిర నియోజకవర్గం చింతకాని మండల కొదుమూరు గ్రామ సమీపంలో మెయిన్ రోడ్డు మీద గుంతలు గుంతలగా మారి ఒక చెరువు లాగా మోకాళ్ళ లోతు నీళ్లు నిలువ ఉండి వర్షాకాలం స్కూల్ పిల్లలకు మరియు మోటార్ సైకిల్లు మీద వెళ్లే ప్రయాణికులకు చాలా ప్రమాదకరంగా మారింది. అదే విధంగా రోడ్డు పక్కనే ఉన్నటువంటి కరెంటు స్తంభాలు, కరెంటు తీగల వల్ల కూడా ప్రమాదం పొంచి ఉంటుంది. కాబట్టి వెంటనే అధికారులు స్పందించి తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి వర్యులు బట్టి విక్రమార్క దృష్టికి తీసుకువెళ్లి ఈ యొక్క సమస్యకు పరిష్కారం చేస్తారని చింతకాని మండల భారతీయ జనతా మండల శాఖ తరపున మేము కోరుచున్నాము.

# విద్యార్థులకు నోట్ పుస్తకాలు, పాఠ్య పుస్తకాలు, యూనిఫాంలు పంపిణీ

టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని



జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నామవరం వేసవి విరామం అనంతరం పాఠశాల మొదటి రోజు ప్రార్థన సభలో మండల విద్యాధికారి ఎస్. రామారావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. పదవ తరగతి పబ్లిక్ పరీక్షల్లో మన పాఠశాల శత శాతం ఫలితాలు సాధించిన నేపథ్యంలో ఆయన విద్యార్థులకు, ఉపాధ్యాయ బృందానికి హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు. ఈ విజయాన్ని కొనసాగిస్తూ కొత్త విద్యాసంవత్సరంలో కూడా అందరూ అంకితభావంతో శ్రమించి, మరిన్ని మెరుగైన ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా, తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించేందుకు ముందుకు వచ్చిన తల్లిదండ్రులను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. పగడాల లింగయ్య తమ కుమారుడిని ప్రైవేట్ పాఠశాల నుండి 7వ తరగతిలో ఈ పాఠశాలలో చేర్పించడాన్ని శ్లాఘనీయమైన నిర్ణయంగా కొనియాడారు. ప్రైవేట్ పాఠశాలల్లో అధిక ఫీజులు చెల్లించాల్సిన పరిస్థితిని మానుకొని, ప్రభుత్వం అందిస్తున్న నాణ్యమైన విద్యా సదుపాయాలు వినియోగించుకోవాలని, మరింతమంది తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాలల వైపు మళ్ళాలని ఆయన పిలుపునిచ్చారు. మొదటి రోజున హాజరైన 48 మంది విద్యార్థులకు నోట్ పుస్తకాలు, పాఠ్య పుస్తకాలు మరియు యూనిఫార్ములు ఉచితంగా పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో తల్లిదండ్రులు, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ ఛైర్మన్ మంగమ్మ , శ్రావణి పాల్గొని విద్యార్థులను ఉత్సాహపరిచారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించినందుకు ముఖ్య అతిథులకు, తల్లిదండ్రులకు, పాఠశాల తరపున ప్రధానోపాధ్యాయులు గండేపల్లి శ్రీనివాసరావు మరియు ఉపాధ్యాయ బృందం హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు.

# అమ్మ మాత అంగన్వాడీ బాట..

టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్

అమ్మ మాతా అంగన్ వాడి బాట కార్యక్రమంలో భాగంగా అంగన్ వాడి కేంద్రాలలో మదర్స్ కమిటీలను బలోపేతం చేయాలని బోధన్ సిడిపిఓ పద్మ అన్నారు. గురువారం బోధన్ పట్టణంలోని అంగన్వాడీ కేంద్రాల్లో ఏర్పాటు చేసిన సమావేశం లో మాట్లాడారు. అమ్మ మాతా అంగన్ వాడి కార్యక్రమంలో భాగంగా రోజు వారి కార్యక్ర మాలు తప్పని సరిగా చేపట్టాలని సూచించారు. ఈ నెల 17వ తేది వరకు చేపట్టవలిసిన కార్యక్రమాలను వివరించారు. మదర్స్ కమిటీలు, స్వయం సహాయక బృందాలతో ర్యాలీ లు నిర్వహించాలని సూచించారు. చిన్నారులకు అందిస్తున్న పోషక ఆహారం గురించి వివరించాలని అన్నారు. బాల్య రక్షణ విద్య అంశాలపై అవగాహన కలి ప్పించాలన్నారు . ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ రాధిక, అంగన్వాడీ టీచర్లు, పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# సాయుధ దళాల పతాక నిధికి విద్యుత్ శాఖ మాజీ ఉద్యోగి రూ.లక్ష విరాళం

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



దేశ రక్షణ కోసం తమ జీవితాలను త్యాగం చేస్తూ తమ భార్య పిల్లలను ఇంటి దగ్గరేవుంచి ఎక్కడో దేశ సరిహద్దులలో భారత దేశ రక్షణ కొరకు, భారత ప్రజల సుఖశాంతుల కొరకు పనిచేస్తున్న భారత త్రివిధ దళాల సేవలు మరవలేనివని అందుకే వారి సంక్షేమానికి భారత దేశ పౌరునిగా చేయూతనందిస్తూ వారికి సంఘీభావము తెలుపుతూ సాయుధ దళాల పతాక నిధికి లక్ష రూపాయల చెక్కును కె. క్రిష్ణ మూర్తి శర్మ (పంతులు) విద్యుత్ శాఖ ఉద్యోగి (రిటైర్డ్) కామారెడ్డి వాస్తవ్యుడు ప్రాంతీయ సైనిక సంక్షేమ అధికారి, నిజామాబాద్, కామారెడ్డి జిల్లాల అధికారి అయిన డి. రమేష్ కు అందజేశారు. తదుపరి ప్రాంతీయ సైనిక సంక్షేమ అధికారి కె. క్రిష్ణ మూర్తి శర్మ (పంతులు) ను శాలువతో సత్కరించి అభినందించారు. కె. క్రిష్ణ మూర్తి శర్మ (పంతులు) లను స్ఫూర్తిగా తీసుకొని కామారెడ్డి, నిజామాబాద్ జిల్లాల నుంచి వ్యాపారస్తులు, ప్రజలు దేశ రక్షణలో విధులు నిర్వహిస్తున్న సైనికులకు, వారి కుటుంబాలకు స్వచ్ఛందముగా విరాళాలను అందించి ఆదుకోవాలని తెలిపుతూ, దేశ రక్షణ కొరకు చేసిన త్యాగాలకన్న మించిన త్యాగం మరి ఏది లేదని కొనియాడారు. ఈ సన్మాన కార్యక్రమములో ప్రాంతీయ సైనిక సంక్షేమ అధికారి (పూ.అ.భ), డి. రమేష్, కార్యాలయ సిబ్బంది, బదాం గంగామోహన్, ఉమేర్ పాల్గొన్నారు.

TIMES OF VARTHA (13-06-2025)madkma_nelgiri main pages (13-02).qxd 6/13/2025 6:13 AM Page 7



# యాదాద్రి భువనగిరి జిల్లా ఆయిల్ ఫామ్ సాగుకు అనుకూలం

**నాణ్యమైన మొక్కలతో అన్నదాతలకు అధిక లాభాలు**

**అత్యధికంగా ఆయిల్ ఫామ్ సాగుకు అన్నదాతలు ముందుకు రావాలి**


**జిల్లా వ్యాప్తంగా 4500 ఎకరాల ఆయిల్ ఫామ్ సాగుకు విధించిన లక్ష్యం**

**తెలంగాణ రాష్ట్ర ఆయిల్ ఫెడరేషన్ రాష్ట్ర మేనేజర్ ప్రవీణ్ రెడ్డి వెల్లడి**



టైమ్స్ ఆఫ్ వార్త - యాదాద్రి

ఆయిల్ ఫామ్ సాగు అనేది పామ్ ఆయిల్ నూనె దిగుబడి కోసం చేసే ముఖ్యమైన వ్యవసాయ పద్ధతిలో నిర్వహించే సాగు. ప్రపంచవ్యాప్తంగా అత్యధికంగా వంట నూనె దివ్వడి చేసుకుంటుంది. ఆల్ఫామ్ చెట్లు మంచి ఉష్ణోగ్రత సూర్య లక్ష్మి మరియు వర్షపాతం కూడిన ప్రాంతాలలో బాగా ఆల్ఫా చెట్లు పెరుగుతాయి. ఆయిల్ ఫామ్ మొక్కలను సరైన పద్ధతిలో, సాంద్రతతో త్రిభుజాకార నమూనాలతో నాటడం చాలా ముఖ్యమని తెలంగాణ ఆయిల్ ఫెడరేషన్ డిప్యూటీ మేనేజర్ ప్రవీణ్ రెడ్డి, యాదాద్రి భువనగిరి జిల్లా కోఆర్డినేటర్ ఏ ప్రవీణ్ కుమార్ తెలిపారు. యాదాద్రి భువనగిరి జిల్లా నారాయణపురం మండలం కంకణాల గూడెం గ్రామంలో రైతులు సాగు చేస్తున్న యాజమాన్యం పద్ధతులు మరియు ఆయిల్ ఫామ్ సాగులో తీసుకోవలసిన మెలకువలపై తెలంగాణ ఆయిల్ ఫెడ్(ప్రభుత్వ రంగ సంస్థ) అధికారులు గురువారం శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆయిల్ ఫామ్ మొక్కల సాగుతో అన్నదాతలు అధిక దిగుబడులను సాధించుకోవడానికి తీసుకోవాల్సిన క్షేత్రస్థాయి పంటపై వివరించడం జరిగింది. తంగళ్ళపల్లి గ్రామంలోని ఆయిల్ ఫామ్ తోటలను అధికారులు నిశితంగా పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారతదేశంలో ఆయిల్ ఫామ్ ఆయిల్ ఉత్పత్తిలో 98 శాతం ఆంధ్ర ప్రదేశ్, తెలంగాణ, కేరళ రాష్ట్రాలలో ఉత్పత్తు లౌతున్నాయని అన్నారు. ముఖ్యంగా వ్యవసాయ రంగంలో ఉష్ణ మండల ప్రాంతాలలో ఫైల్ ఫామ్ వ్యవసాయం లాభదాయకమైనదని మరియు ప్రియమైన వెంచర్ గా ఉద్భవించుతుందని ప్రవీణ్ రెడ్డి వివరించారు. ఆయిల్ ఫామ్ సాగు దీర్ఘకాలిక సాగు పంటఆని, ఒక్కసారి మొక్కలను త్రిభుజాకార నమూనాలతో నాటాలని, మొక్కల మధ్య 60 సెంటీమీటర్ల అంతరాయం ఉండాలని, హెక్టార్ కు 145 మొక్కలు నాటాలని వారు రైతులతో వివరించారు. ఒక్కసారి ఆయిల్ ఫోన్ మొక్కలు నాటిన తోట 30 సంవత్సరాల వరకు అన్నదాతలు అధిక లాభాలను గడింప జేస్తాయని వారు రైతులకు వివరించారు. అంతేగాక ఒక ఎకరా వరి పంట సాగుకు కావలసిన నీటితో నాలుగు ఎకరాలలో ఆయిల్ ఫామ్ తోటలు పెంచకో వచ్చునని, ఎటువంటి ప్రకృతి వైపరీత్యాలను సైతం తట్టుకొని ఆయిల్ ఫామ్ సాగు కొనసాగించుకోవచ్చునని, ప్రస్తుతం మార్కెట్లో ఒకటన్ను గెలలు 20 వేల నుండి 22 వేల రూపాయలు పలుకు తుందని తెలిపారు.అన్ని పంటల కన్నా అన్నదాతలకు ప్రస్తుత పరిస్థితులలో ఆయిల్ ఫామ్ సాగు మంచి లాభ దాయక మైనదని, సరసమైన ధరలను పొందవచ్చునని హామీ ఇచ్చారు. ప్రస్తుత పరిస్థితులలో ఆయిల్ ఫామ్ సాగు అనేది నూనె దిగుబడి కోసం చేసే ముఖ్యమైన వ్యవసాయ పద్ధతిని అన్నారు. తెలంగాణ ఆయిల్ ఫెడరేషన్, ఉద్యాన వనశాఖ,సంయుక్తంగా ఆయిల్ ఫామ్ సాగుపై రైతులకు జిల్లా వ్యాప్తంగా అవగాహన సదస్సులను ఏర్పాటు చేసి ఆయిల్ ఫామ్ సాగు ప్రాముఖ్యత, అధిక లాభాలను గడించడమే గాక ఆర్థికాభి వృద్ధి పొందవచ్చునని వివరించారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ అధికారి హరీష్,మానిటరింగ్ అధికారి శ్రీరామ్, రైతులు డాక్టర్ పర్వత రెడ్డి,సతి రెడ్డి,శ్రీనివాస్,యాది రెడ్డి,వంగూరి యాదయ్య తదితరులు పాల్గొన్నారు.



## సినీ నిర్మాత కావూరి ఇకలేరు..

అమరావతి: సీనియర్ సినీ నిర్మాత కావూరి మహేంద్ర(79) కన్నుమూశారు. గత అర్ధరాత్రి గుంటూరులోని ఒక ప్రైవేటు ఆసుపత్రిలో కావూరి తుదిశ్వాస విడిచారు. చెన్నైలో ప్రారంభమైన ఆయన సినీ ప్రస్థానంలో 50కి పైగా సినిమాలు నిర్మించారు. గీతా ఆర్ట్స్ పిక్చర్స్, ఎ.ఎ ఆర్ట్స్ బ్యానర్ పైనా ఆయన చిత్రనిర్మాణం చేశారు. సినీ పరిశ్రమ హైదరాబాద్ వచ్చాక ఎ.ఎ.ఆర్ట్స్ బ్యానర్ లో శ్రీహరిని హీరోగా పరిచయం చేశారు. ఆయన నటుడు, నిర్మాత డాక్టర్ మాదాల రవికి మామగారు. దర్శకుడు గోపీచంద్ మలినేనిని దర్శకత్వ శాఖలో పరిచయం చేసింది ఆయనే. గుంటూరులోని మహాప్రస్థానంలో గురువారం మధ్యాహ్నం అంత్యక్రియలు జరుగుతాయి.

## యోగాతో సంపూర్ణ ఆరోగ్యం

హనుమకొండ,జూన్ 12,టైమ్స్ ఆఫ్ వార్త:



యోగాతో సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని యోగా గురువు పోషాల శ్రీనివాస్ తెలిపారు. గురువారం ప్రజాపిత బ్రహ్మకుమారి ఈశ్వరీయ విశ్వవిద్యాలయము ఆధ్వర్యంలో శ్రీ సద్గురు శివానంద వేద మండపం హన్మకొండలోని విజయ టాకీస్ రోడ్ లో 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ యోగా గురువు పోశాల శ్రీనివాస్ ను రాజయోగిని బ్రహ్మకుమారిలు సవిత, విమల, శ్రీదేవి శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా యోగా గురువు శ్రీనివాస్ మాట్లాడుతూ.... గత 25 సంవత్సరాలుగా సుమారు 157 గ్రామాలలో ఉచిత యోగ శిక్షణ శిబిరాలను నిర్వహిస్తూ, ఆరోగ్య వంతమైన సమాజాన్ని నిర్మిస్తున్నానని తెలియజేశారు. భారతదేశంలో పుట్టిన యోగ నేడు విశ్వవ్యాప్తం చేయడం చాలా ఆనందంగా ఉందని, ఇలాంటి యోగాను భారతీయులందరూ తమ యొక్క నిత్యజీవితంలో భాగం చేసుకుని, ప్రతిరోజూ ఉదయం, సాయంత్రం 30 నిమిషాల పాటు యోగా చేయగలిగితే దీర్ఘకాలిక రుగ్మతలైన బిపి, షుగర్, అల్సర్, అస్తమా, థైరాయిడ్, నిద్రలేమి లు తగ్గుతాయని తెలియజేశారు. ప్రతిరోజు యోగా చేయడం వల్ల మానసిక, శారీరక ప్రశాంతత లభిస్తుందని, ధ్యానం చేయటం వల్ల విద్యార్థినీ విద్యార్థుల్లో జ్ఞాపకశక్తి పెంపొందుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో యోగా గురువు జితేందర్, ప్రముఖ డాక్టర్లు ప్రమీల దేవి, వంశీకృష్ణ, ప్రవీణ్ కుమార్, వశిష్ట, బ్రహ్మకుమారీలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## రైతు భరోసాకు దరఖాస్తు చేసుకోవాలి

**మండల వ్యవసాయ అధికారి సోములపల్లి మానస**

టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని

చింతకాని మండల పరిధిలో కొత్తగా పట్టాదారు పాస్బుక్ పొందిన రైతులు వానాకాలం రైతు భరోసాకి దరఖాస్తు చేసుకోవాలి అని తెలిపారు.దరఖాస్తు చేసుకోవడానికి అవసరమైన పత్రాలు 1) పట్టాదారు పాస్ పుస్తకం జిరాక్స్ లేదా డిజిటల్ సంతకం అయిన జిరాక్స్,2) ఆధార్ కార్డు జిరాక్స్,3) బ్యాంకు సేవింగ్ ఖాతా జిరాక్స్ ,4) దరఖాస్తు ఫారం పైన తెలుపబడిన పత్రాలను సంబంధిత క్లస్టర్ వ్యవసాయ విస్తరణ అధికారి(ఏఈవో) గారికి సమర్పించాలి. 05-06-2025 నాటికి భూ భారతి (ధరణి) పోర్టల్ లో ఉన్న పట్టాదారుల డేటా రైతు భరోసా పథకం కింద అర్హులైన రైతులకు సాయం అందించేందుకు భూపరిపాలన ప్రధాన కమిషనర్ నుండి పొందబడింది. డిజిటల్ సంతకం అయిన రైతులు అర్హులు.గతంలో రైతు భరోసా పొందిన రైతులు మళ్లీ దరఖాస్తు చేయవలసిన అవసరం లేదు అని తెలిపారు.

## ఎడపల్లి మండలంలో రెవెన్యూ సదస్సులకు విశేష స్పందన

**426 దరఖాస్తులు స్వీకరణ...**

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి




ఎడపల్లి మండలంలోని కుర్నాపల్లి గ్రామంలో గురువారం పదవ రోజు నిర్వహించిన రెవెన్యూ సదస్సుకు ప్రజల నుంచి అనూహ్య స్పందన లభిస్తుంది.ఈ సదస్సులో తహసీల్దార్‌తో పాటు రెవెన్యూ సిబ్బంది మొత్తం144 దరఖాస్తులను స్వీకరించారు. భూ సమస్యలు, పట్టా మార్పిడులు, ధృవపత్రాల జారీ వంటి వివిధ రెవెన్యూ సంబంధిత అంశాలపై ప్రజలు తమ దరఖాస్తులను సమర్పించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ దత్తాత్రి మాట్లాడుతూ... ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన అవసరం లేకుండా, గ్రామాల్లోనే రెవెన్యూ సదస్సులు నిర్వహించడం ద్వారా నేరుగా సమస్యలను తెలుసుకుని పరిష్కరించేందుకు ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని చేపట్టిందని తెలిపారు. ఇప్పటివరకు మండలంలోని వివిధ గ్రామాల్లో నిర్వహించిన రెవెన్యూ సదస్సుల్లో మొత్తం 426 దరఖాస్తులు అందినట్లు ఆయన వెల్లడించారు. స్వీకరించిన దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి, అర్హులైన ప్రతి ఒక్కరికీ న్యాయం జరిగేలా చూస్తామని హామీ ఇచ్చారు. కుర్నాపల్లి సదస్సులో గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. ప్రజల సమస్యలను తక్షణమే పరిష్కరించడానికి ఈ సదస్సులు ఎంతగానో ఉపయోగపడతాయని గ్రామస్తులు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ ఇన్‌స్పెక్టర్, వీఆర్వోలు, ఇతర రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# అన్ని వసతులతో ప్రభుత్వ పాఠశాలలు ప్రారంభం

**జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద**

వర్ధన్నపేట,జూన్12,టైమ్స్ ఆఫ్ వార్త:





విద్యార్థుల కోసం అన్ని వసతులతో ప్రభుత్వ పాఠశాలలు సిద్ధమై ప్రారంభమయ్యాయని వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్యశారద అన్నారు. గురువారం జయశంకర్ బడిబాట కార్యక్రమంలో భాగంగా వర్ధన్నపేట మండలం లేబర్తి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన పేరెంట్, టీచర్ కమిటీ మీటింగ్ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ సత్యశారద ముఖ్యఅతిదిగా పాల్గొని, ప్రభుత్వ పాఠశాలలో ప్రారంభోత్సవం మొదటి రోజైనా కారణంగా పిల్లలకు యూనిఫామ్స్, బుక్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గతంలో ఉన్న సంఖ్య కంటే మరింత ఎక్కువ సంఖ్యలో నూతన అడ్మిషన్లు తీసుకువచ్చిన, అందుకు కృషి చేసిన అధికారులను, సిబ్బందిని కలెక్టర్ అభినందించారు. అనంతరం పిల్లల తల్లిదండ్రులను ఉద్దేశించి కలెక్టర్ మాట్లాడుతూ... ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన వసతులతో పాటు, పౌష్టికాహారం, న్యూట్రిషన్, హెల్త్ కేరింగ్ అంశాల పైన ప్రభుత్వం శ్రద్ధ తీసుకుంటుందని, ప్రభుత్వ పాఠశాలు ప్రైవేటు పాఠశాలలకు దీటుగా పనిచేస్తున్నాయని జిల్లా కలెక్టర్ సత్యశారద పేర్కొన్నారు. గత సంవత్సరం టెన్త్ క్లాస్ లో 100% రిజల్ట్ తీసుకొచ్చినందుకు అభినందిస్తూ ఈ సంవత్సరంలో కూడా పిల్లలకి చదువుతోపాటు స్కిల్ డెవలప్మెంట్ తదితర అంశాలపై అవగాహన కల్పించాలని పాఠశాల ఉపాధ్యాయులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి జ్ఞానేశ్వర్, వర్ధన్నపేట తాసిల్దార్ విద్యాసాగర్, ఎంఈఓ శ్రీధర్, ఎంపీడీవో వెంకటరమణ, ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు, పాఠశాల ఉపాధ్యాయిని, ఉపాద్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్లుశంకుస్థాపన..!

**మారబోయిన వెంకటేశ్వర్లు**

టైమ్స్ ఆఫ్ వార్త - మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి



తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా మొదలుపెట్టిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం డోర్నకల్ నియోజకవర్గం ఎమ్మెల్యే,డిప్యూటీ స్పీకర్ డాక్టర్ రామచంద్రనాయక్ ఆదేశాలతో చిన్నగూడూరు మండలంలోని పగిడిపల్లి, గుండం రాజు పల్లి, ఉగ్గంపల్లి, విస్సంపల్లి, తుమ్మల చెరువు తండా, చిన్నగూడూరు, మేఘ్య తండా, జయ్యారం, మంగోలి గూడెం, మన్నెగూడెం గ్రామాలలో యుద్ధ ప్రాతిపదికన ఇండ్ల నిర్మాణానికి ముగ్గులు పోయడం జరిగిందని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మారబోయిన వెంకటేశ్వర్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంటి నిర్మాణానికి BC లకు 5 లక్షలు,SC,ST లకు 6 లక్షలు,సొంత ఇంటి నిర్మాణంలో పనిచేసినటువంటి వారికి రూ.27000లు అదనంగా స్వచ్ఛభారత్ మరుగుదొడ్ల నిర్మాణం కింద రూ.12000లు ఇంటి నిర్మాణానికి డబ్బులు సరిపోవడం లేదని బాధపడే వారికి డ్వాక్రా, శ్రీనిధి లోన్లు 1 లక్ష వరకు అందించడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల నాయకులు బిక్య నాయక్, సుధా గాని నాగేష్, వాసం సుధాకర్, దుండి వెంకన్న, యాకన్న ముదిరాజ్,చిన్నాల యాకాంబ్రం ఇందిరమ్మ కమిటీ నాయకులు, కాంగ్రెస్ పార్టీ గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ షాక్‌కు గురై ఎద్దు మృతి





వర్ధన్నపేట,జూన్12,టైమ్స్ ఆఫ్ వార్త:

విద్యుత్ షాక్ కు గురై ఎద్దు మృతి చెందిన సంఘటన వర్ధన్నపేట మండలం ఇల్లంద గ్రామంలో చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం... గురువారం ఇల్లంద శివారు భారత్ గ్యాస్ గోదాం సమీపంలోని వరంగల్ ఖమ్మం జాతీయ రహదారి ప్రక్కన ఉన్న విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ ఎత్తులో కాకుండా కిందికి ఉండడంతో విద్యుత్ షాక్ తగిలి ఇల్లంద గ్రామానికి చెందిన రైతు బొంతల అనిల్ ఎద్దు అక్కడికక్కడే మృతి చెందింది. ఎద్దు సుమారు రూ.90 వేల రూపాయల విలువగలదని, దుక్కిటెద్దు మృతి చెందడంతో రైతు అనిల్ ఆవేదన వ్యక్తం చేసాడు. విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ కిందికి ఉండడంతోనే ఈ ప్రమాదం జరిగిందని, విద్యుత్ అధికారులు తనకు న్యాయం చేయాలని రైతు కోరారు.

TIMES OF VARTHA (13-06-2025)madkma_nelgiri main pages (13-02).qxd 6/13/2025 6:13 AM Page 8





# ఎలాంటిపర్మిషన్ లేకుండా కుంటలు చెరువులలో మట్టి తవ్వకాలు

**చోద్యం చూస్తున్న అధికారులు!**

**యదేచ్ఛగా ట్రాక్టర్ ఓనర్లు డబ్బులకు అమ్ముడు**

**మైనింగ్ అధికారులు తాసిల్దార్లు**

**చూసి చూడనట్లు..!**

**కుంటలలో భూములు ఆక్రమణ అయిన**

**పట్టించుకోని వైనం.**

టైమ్స్ ఆఫ్ వార్త సూర్యాపేట జిల్లా ప్రతినిధి
(పోతరాజు వెంకన్న)



తుంగతుర్తి నియోజకవర్గం పరిధిలోని పలు మండలాలలో అక్రమంగా మట్టి తవ్వకాలు జరుగుతున్నాయని ఎన్నోసార్లు పత్రికల్లో వచ్చినప్పటికీ పట్టించుకోని మండల అధికారులు. మైనింగ్ అధికారులు, పలు మండలాలలోని గుంటలలో చెరువులలో ఎలాంటి అనుమతులు లేకుండా పర్మిషన్ లేకుండా మట్టిని తోవ్వకొని అట్టి మట్టిని డబ్బుగా మార్చుకుంటూ లక్షలు కొల్లగొడుతున్నారని ఎన్నోసార్లు పలు మండలాల్లోని రైతులు రాజకీయ నాయకులు చెప్పినప్పటికీ ఎలాంటి పర్మిషన్ లేకుండా అడ్డగోలుగా మట్టిని గత కొన్ని నెలల నుండి వేసవికాలంలోనే బాగా మట్టిని అమ్ముకోవడం సొమ్ము చేసుకుంటున్నారని గత కొన్ని నెలల నుండి పత్రికలలో రాతలు రాసినప్పటికీ పట్టించుకోని వైనం. కొన్ని మండలాలలో పలు పార్టీల నాయకులు రైతులు మొరపెట్టుకున్నప్పటికీ ఇష్టం వచ్చినట్లు జెసిబి లతో చెరువులలో రెండు మూడు ఖండాలలోతో మట్టిని తోడుకొని వెళ్లడంతో వర్షాకాలంలో చెరువులు కుంటలలో భారీగా నీరు వచ్చినప్పుడు మూగజీవాలు అందులో పడి చనిపోవడం మరోపక్క పిల్లలు వేసవి కాలంలో ఈతలకు వెళ్లి అందులో లోతు తెలవక సొరంగ మార్గాలలో పిల్లలు సరిగా ఈత నేర్చుకోక అందులో మునిగి చనిపోవడం విషాదంగా వికటజీవులుగా చూస్తున్నామన్నారు. అయినప్పటికీ ఈ నియోజకవర్గంలోని పలు మండలాలలో కుంటలు చెరువులు, కబ్జాలకు గురవుతున్న ఎన్నోసార్లు కొంతమంది భూస్వాములు తగాదాలు పడ్డప్పుడు కొట్టుకున్నప్పుడు కేసులు వారిపై పెట్టడం చేతులు దులుపుకోవడం జరుగుతుందన్నారు. ఇన్ని జరిగినప్పటికీ మండలంలోని తాసిల్దార్ కేంద్రాలలో ఎమ్మార్వోలకు వినతి పత్రం ఇచ్చినప్పటికీ పట్టించుకోకపోవడం దురదృష్టకరమన్నారు. పలు మండలాలలోని రైతులు ఇలా కుంటలలో చెరువులలో పక్కనే ఉన్న భూస్వాములు వాటిని ఆక్రమించుకొని వారి భూభాగంలోని పట్ట నెంబర్లను వేసి కబ్జాలు చేస్తున్నారు. అయినప్పటికీ మండల తాసిల్దారులు ఉలుకు పలుకు లేక వారు వ్యవరిస్తున్నారు. డబ్బులకు అమ్ముడుపోయి వారికి చాటు మార్గంలో పట్టాలు చేస్తున్నారు. ఇది ఏమిటని కొంతమంది రైతులు అడుగుతే మాకు తెలియదని చేతులు దులుపుకుంటున్నారు. ఇంకా కొంతమంది రైతులు చెరువులను కుంటలను పక్కనే ఉన్న రైతులు పొలాలు గా మార్చుకుంటున్నారు. ఇది ఏమిటి అని గ్రామస్తులు అడగగా నీకు ఏమీ అవసరం అది ప్రభుత్వ భూమి మేము దున్నుకుంటున్నాం తప్ప మా భూమి కాదు ప్రభుత్వం అడుగుతే ఇస్తాం అని చెప్పి కక్షలు పెంచుకుంటున్నారు. భూ తగాదాలతో కోర్టుల చుట్టూ పోలీస్ స్టేషన్ల చుట్టూ రైతులు తిరుగుతున్నారు. అయినా పట్టించుకోని జిల్లా యంత్రాంగం ఏది ఏమైనప్పటికీ మైనింగ్ అధికారులు కుంటలు చెరువుల పర్యవేక్షణ అధికారులు తక్షణమే ఈ నియోజకవర్గం లోని పలు మండలాలలోని కుంటలను చెరువులను హద్దులు ఏర్పాటు చేసి ప్రభుత్వ బోర్డులను ఏర్పాటు చేయాలని పలు మండలాల రైతులు కోరుతున్నారు. వివిధ మండలాలలోని ప్రైవేట్ ట్రాక్టర్ల యజమానులు మట్టిని యదేచ్ఛగా ఎలాంటి పర్మిషన్ తీసుకోకుండా ప్రైవేటు స్థలాలలో మట్టిని ఒక ట్రిప్పుకు ఎనిమిది వందల రూపాయలు చొప్పున అమ్ముకోవడం వారు సొమ్ము చేసుకుంటున్నారని రైతులు ఆరోపిస్తున్నారు. ప్రభుత్వ భూములలో మట్టి తవ్వకాలను నిలిపివేయాలని పలు మండలాల రైతులు డిమాండ్ చేస్తున్నారు. లేనియెడల జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నాలు రాస్తా చేస్తామని రైతు సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి.

# రైతులను నట్టేట ముంచిన కాంగ్రెస్ సర్కార్:

## ఎంఎల్ఏ పాయల్ శంకర్

కాంగ్రెస్ అధికారంలోకి వస్తే రైతులను ఆదుకుంటామని హామీలు ఇచ్చి రైతాంగాన్ని నట్టేట ముంచిందని బిజెపి ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్ ఆరోపించారు. గురువారం బిజెపి రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత పదేండ్లు బిఆర్ఎస్ పాలనలో రైతులు ఒకరకమైన బాధలో ఉండగా, ఏడాదిన్నర క్రితం అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వంతో రైతుల పరిస్థితి రెంటికి చెడ్డ రేవడిగా మారిందన్నారు. గతంలో మల్కాజిగిరి ఎంపీగా, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా ఉన్న రేవంత్ రెడ్డి రైతుల సంక్షేమంపై ఘనంగా హామీలు ఇచ్చారని, రైతులకు కష్టాలు లేకుండా చూస్తా, రెండు లక్షల వరకు రుణాన్ని ఏకకాలంలో మాఫీ చేస్తా అనే మాటలకు ఆశపడ్డ రైతులు కాంగ్రెస్ పార్టీకి ఓటు వేశారని ఆయన తెలిపారు. కానీ ఈరోజు సగం మంది రైతులకు మాత్రమే రుణమాఫీ జరిగిందని ప్రభుత్వమే చెబుతోందని, మిగిలిన సగం మంది రైతులు ఇంకా రుణమాఫీ కోసం ఎదురు చూస్తునే ఉన్నారని తెలిపారు. రైతులు వ్యవసాయ పనులు మొదలుపెడుతున్నారు కానీ, రైతులు విత్తనాలు వేసే



పరిస్థితికి చేతిలో పైసా లేదు, ప్రభుత్వం ఇప్పటివరకు రుణమాఫీ చేయలేదు అని పాయల్ శంకర్ విమర్శించారు. రాష్ట్రస్థాయిలో బ్యాంకర్ల సమావేశం తర్వాత జిల్లాల స్థాయిలో బ్యాంకర్ల సమావేశాలు జరగలేదన్నారు.

# సమర సన్నాహకం

**భారత్-ఏతో శుభ్‌మన్ గిల్‌సేన ఢీ**

**నేటి నుంచి ఫస్ట్‌క్లాస్ టూర్ మ్యాచ్**

లండన్ (ఇంగ్లాండ్) : బోర్డర్-గవాస్కర్ ట్రోఫీ తర్వాత భారత టెస్టు క్రికెట్ దిగ్గజాల సేవలను కోల్పోయింది. విరాట్ కోహ్లి, రోహిత్ శర్మ, రవిచంద్రన్ అశ్విన్‌లు ఐదు రోజుల ఫార్మాట్‌కు వీడ్కోలు పలికారు. కెప్టెన్‌గా రోహిత్ శర్మ స్థానాన్ని శుభ్‌మన్ గిల్ అందుకున్నా.. ఓపెనర్‌గా అతడి స్థానం భర్తీ చేయాల్సి ఉంది. విరాట్ కోహ్లి లేని భారత టెస్టు జట్టును ఊహించలేం. కోహ్లి వీడ్కోలు నిర్ణయంతో బ్యాటింగ్ లైనప్‌లో నం.4 స్థానం ఖాళీ అయ్యింది. బ్యాటింగ్ లైనప్‌లో రెండు కీలక స్థానాలకు సరైన బ్యాటర్లను ఎంచుకోవటంతో పాటు కీలక పేస్ ఆల్‌రౌండర్‌ను తేల్చుకోవాల్సిన అవసరం ఏర్పడింది. బజ్‌బాల్ క్రికెట్‌తో ఇంగ్లాండ్ ఫేవరేట్‌గా బరిలోకి దిగుతున్న టెండూల్కర్-అండర్సన్ ట్రోఫీలో టీమ్ ఇండియా ఏ అవకాశాన్ని వదులుకునేలా లేదు. తొలి టెస్టు ముంగిట ఎదుర్కొంటున్న పలు కీలక సవాళ్లకు నేటి నుంచి భారత్-ఏతో జరుగనున్న టూర్ గేమ్‌లో సమాధానం దొరబుచ్చుకోవాలని జట్టు మేనేజ్‌మెంట్ భావిస్తోంది. గ్రేటర్ లండన్‌లోని బకెన్హామ్ కెంట్ కౌంటీ క్రికెట్ గ్రౌండ్‌లో నేటి నుంచి భారత్-ఏ, భారత్ నాలుగు రోజుల వార్మప్ మ్యాచ్ ఆరంభం కానుంది.

ఓపెనర్‌గా రాహుల్? : యువ ఓపెనర్ యశస్వి జైస్వాల్‌కు తోడుగా ఇన్నింగ్స్‌ను మొదలెట్టే మరో ఓపెనర్ ఎవరనే ప్రశ్నకు టీమ్ మేనేజ్‌మెంట్ ఇంగ్లాండ్ లయన్స్‌తో రెండో అనధికార టెస్టులోనే సమాధానం ఇచ్చే ప్రయత్నం చేసింది. గతంలో రిజర్వ్ ఓపెనర్‌గా జట్టుతో ప్రయాణం చేసిన కెఎల్ రాహుల్.. రోహిత్ శర్మ స్థానం దక్కించుకునే వీలుంది. రెండో అనధికార టెస్టులో భారత్-ఏ తరఫున ఆడిన కెఎల్ రాహుల్ తొలి ఇన్నింగ్స్‌లో 116 పరుగులు, రెండో ఇన్నింగ్స్‌లో 51 పరుగులు సాధించాడు. పేసర్లకు అనుకూలించిన పిచ్‌పై కెఎల్ రాహుల్ ఆకట్టుకునే ఆట తీరు ప్రదర్శించాడని ఇంగ్లాండ్ బౌలర్ క్రిస్ వోక్స్ సైతం కితాబిచ్చాడు. ఓ సెంచరీ, అర్ధ సెంచరీతో దంచికొట్టిన రాహుల్ ఓపెనర్‌గా రావటం లాంఛనమేనని తెలుస్తోంది.

ఆ స్థానంలో గిల్ వస్తాడా? : ఇక విరాట్ కోహ్లి నం.4 బ్యాటింగ్ పొజిషన్‌పై చిక్కుముడి కొనసాగుతుంది. టూర్ గేమ్‌లో భారత్ తరఫున ఆ స్థానంలో ఎవరు బ్యాటింగ్ చేస్తారనే ఆసక్తి నెలకొంది. శుభ్‌మన్ గిల్ నం.3 స్థానం వదులుకుని నం.4 స్థానంలోకి వస్తాడా? లేదంటే యువ బ్యాటర్ సాయి సుదర్శన్, అభిమన్యు ఈశ్వరన్‌లో ఒకరికి అవకాశం ఇస్తారా? అనేది తేలాల్సి ఉంది. గిల్ బ్యాటింగ్ పొజిషన్‌లో మార్పులు ఉన్నా లేకపోయినా.. సాయి సుదర్శన్, అభిమన్యు ఈశ్వరన్ సహా కరుణ్ నాయర్‌లో ఒకరు తుది జట్టులో నిలువనున్నారు. అభిమన్యు ఈశ్వరన్, సాయి సుదర్శన్, కరుణ్ నాయర్‌లు ఇటీవల అనధికార టెస్టులతో పాటు దేశవాళీ సర్క్యూట్‌లో నిలకడగా రాణించారు. టెస్టు జట్టులో అవకాశం కోసం ఎదురుచూస్తున్నారు. నేటి నుంచి ఆరంభం కానున్న టూర్ గేమ్ ఈ ముగ్గురు బ్యాటర్లకు కఠిన పరీక్షగా నిలువనుంది.

నితీశ్, ఠాకూర్‌లలో ఎవరు? : పేస్ ఆల్‌రౌండర్‌గా ఎవరిని ఎంచుకోవాలనే తర్జనభర్జన జట్టు మేనేజ్‌మెంట్‌లో కనిపిస్తోంది. బోర్డర్-గవాస్కర్ ట్రోఫీలో బ్యాట్‌తో నిలకడగా మెరిసిన నితీశ్ కుమార్ రెడ్డి.. బంతితో తేలిపోయాడు. ఇటీవల ఐపీఎల్‌లోనూ నితీశ్ అంచనాలను అందుకోలేదు. మరోవైపు శార్దుల్ ఠాకూర్ ఐపీఎల్ వేలంలో నిరాశ ఎదుర్కొన్నా.. తర్వాత లక్నో తరఫున అదరగొట్టాడు. బ్యాట్‌తో, బంతితో మంచి ప్రదర్శన చేయటంలో శార్దుల్ ఠాకూర్ దిట్ట. భారత్-ఏ తరఫున అనధికార టెస్టుల్లోనూ శార్దుల్ మెరుగైన ప్రదర్శన చేశాడు. బ్యాట్‌తో పరుగులు రాబట్టడం కంటే బంతితో బ్యాటర్లపై ఒత్తిడి కొనసాగించే పేస్ ఆల్‌రౌండర్‌కు గిల్, గంభీర్ ఓటేయనున్నారు. నేడు వార్మప్ మ్యాచ్‌లో నితీశ్ కుమార్ రెడ్డి, శార్దుల్ ఠాకూర్‌లు తుది జట్టులో చోటు కోసం ఉత్తమ ప్రదర్శన చేయాలని ఎదురుచూస్తున్నారు. నాలుగు రోజుల టూర్ గేమ్‌లో అభిమన్యు ఈశ్వరన్, రుతురాజ్ గైక్వాడ్, యశస్వి జైస్వాల్, ధ్రువ్ జురెల్, సర్ఫరాజ్ ఖాన్ బరిలోకి దిగుతున్నారు. ప్రసిద్ కృష్ణ, జస్‌ప్రీత్ బుమ్రా, మహ్మద్ సిరాజ్, కుల్దీప్ యాదవ్, రవీంద్ర జడేజా, రిషబ్ పంత్ ఇంగ్లీశ్ పరిస్థితులకు అలవాటు పడేందుకు టూర్ గేమ్‌ను సద్వినియోగం చేసుకోవాలని భావిస్తున్నారు.



# తిరుపతి-కరీంనగర్ మధ్య 8 ప్రత్యేక రైళ్లు



ప్రయాణీకుల రద్దీ దృష్టా దక్షిణ మధ్య రైల్వే తిరుపతి, కరీంనగర్ మధ్య 8 వీక్లీ స్పెషల్ రైళ్లు నడుపనుంది. జులై 6 నుండి 27వ తేదీ వరకు తిరుపతి-కరీంనగర్ (02761) ప్రత్యేక రైళ్లు ప్రతి ఆది వారం, జులై 7 నుండి 28 వరకు కరీంనగర్-తిరుపతి (02762) ప్రత్యేక రైళ్లు ప్రతి సోమవారం నడుపనున్నట్లు దక్షిణ మధ్య రైల్వే వెల్లడించింది. ఈ ప్రత్యేక రైళ్లు రేణిగుంట, గూడుర్, నెల్లూర్, ఓంగోలు, చీరాల, తెనాలి, విజయవాడ, మధిర, ఖమ్మం, డోర్నకల్, మహబూబాబాద్, వరంగల్, జమ్మికుంట, పెద్దపల్లి స్టేషన్‌లలో ఆగుతాయని అధికారులు తెలిపారు.

## బెంగళూరు, బీదర్ మధ్య 10 ప్రత్యేక రైళ్లు

ప్రయాణీకుల రద్దీ దృష్టా దక్షిణ మధ్య రైల్వే ఎస్ఎంవిటి బెంగళూరు, బీదర్ మధ్య 10 ప్రత్యేక రైళ్లు నడుపుతున్నట్లు తెలిపింది. జూన్ 15 నుండి 29 వరకు ఎస్ఎంవిటి బెంగళూరు బీదర్ (06539) ప్రత్యేక రైలు ప్రతి శుక్ర, ఆదివారాల్లో, ఈ నెల 16 నుండి 30 వరకు బీదర్-ఎస్ఎంవిటి బెంగళూరు (06540) ప్రత్యేక రైలు ప్రతి శని, సోమవారాల్లో నడుస్తాయని దక్షిణ మధ్య రైల్వే సిపిఆర్ఓ ఎ. శ్రీధర్ తెలిపారు. ఈ రైళ్లు యెలహంక, హిందూపూర్, ధర్మవరం, అనంతపూర్, గుంతకల్, ఆదోని, మంత్రాలయం రోడ్, రాయిచూర్, క్రిష్ణ, యాద్గిర్, వాడి, షాబాద్, కలబుర్గి, హుమ్నాబాద్ స్టేషన్‌లలో ఆగుతుందని తెలిపారు.

# నటి కల్పికపై కేసు నమోదు



సినీనటి కల్పికపై గచ్చిబౌలి పోలీసులు కేసు నమో దు చేశారు. బీఎన్ఎస్ యాక్ట్ ప్రకారం 324(4), 352, 351(2) సెక్షన్ల కింద గ చ్చిబౌలి పోలీసులు కేసు నమోదు చేశారు. ప్రిజం పబ్ లో బిల్ చెల్లించకుండా సిబ్బంది పట్ల అసభ్యంగా కల్పిక ప్రవర్తించారు. ప్లే ట్స్ విసిరేయడం, సిబ్బందిని బాడీ షేమింగ్ చేయడం, బూతులు తిట్టినందుకు ప్రిజం పబ్ యాజమాన్యం పోలీసులకు ఫి ర్యాదు చేసింది. పోలీసుల సమక్షంలోనే హంగామా సృష్టించారంటూ ఫిర్యాదు చేశారు. ప్రిజం పబ్బు యజమాని దీపక్ బజాజ్ కోర్టులో పిటీషన్ వేశారు. గచ్చిబౌలి పోలీసులు కోర్టు అనుమతితో నటి కల్పికపై కేసు నమోదు చేశారు. మే,29వ తేదీన క్లబ్‌కు వెళ్లిన కల్పిన పుట్టిన రోజు సందర్భంగా పబ్బుకు వెళ్లింది, రూ.2,200 బిల్లు చేయగా, కాంప్లిమెంటరీగా కేక్ ఇవ్వాలని పబ్బు సిబ్బందిని కోరగా, కుదరదని మేనేజర్ చెప్పడంతో గొడవకు దిగింది. అక్కడికి వచ్చిన సిబ్బందిని భూతులు తిట్టడంతో అక్కడ ఉన్న వస్తువులు విసిరేసింది. అంతేకాకుండా సోషల్ మీడియాలో పబ్బు సిబ్బందిపై పలు ఆరోపణలు చేసింది. బిల్ పే చేయకుండా సిబ్బంది పట్ల అసభ్యంగా ప్రవర్తించినందుకు ప్రిజం పబ్ యాజమాన్యం పోలీసులకు ఫిర్యాదు చేసింది. పబ్‌లో జరిగిన గొడవను యాజమాన్యం రికార్డు చేసింది. దీనికి సంబంధించిన వీడియోలను పోలీసులకు అందించింది.

# ఘనంగా పుట్టినరోజు వేడుకలు





టైమ్స్ ఆఫ్ వార్త - గాంధారి

గాంధారి మండల కేంద్రంలోని శ్రీ బాలాజీ మల్టీ షో రూమ్‌లో అంగన్‌వాడీ టీచర్ సుజాత, సురేందర్ దంపతుల కుమారుడు బస్సి జోదరాజ్ తన పదవ పుట్టినరోజు వేడుకలను గురువారం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పలువురు కుటుంబ సభ్యులు, స్నేహితులు, స్థానికులు పాల్గొని జోదరాజ్‌ను ఆశీర్వదించారు. ఈ వేడుకలు మరింత ఆకర్షణీయంగా, గుర్తుండిపోయేలా జరిగాయని పలువురు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బంధువులు కుటుంబ సభ్యులు స్నేహితులు తదితరులు పాల్గొన్నారు

# తాటి చెట్లను నరికిన వారిపై

# చట్టపరమైన చర్యలు తీసుకోవాలి

**గౌడ సంఘం గ్రామ శాఖ అధ్యక్షులు ఆకుల నాగయ్య**



టైమ్స్ ఆఫ్ వార్త, నాగారం

వర్ధమానుకోట రెవెన్యూ పరిధిలోని నాగారం బంగ్లా వద్ద 8 తాటి చెట్లను నరికి వేయగా ఇట్టి విషయంపై వర్ధమానుకోట గౌడ సంఘం ఆధ్వర్యంలో మంగళవారం తుంగతుర్తి ఎక్సైజ్ సీఐ కీ ఫిర్యాదు చేయగా బుధవారం విచారణ జరిపినారు. తాటి చెట్లను నరికి వేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆకుల శ్రీనివాస్, వీరయ్య, రవి, తదితరులు పాల్గొన్నారు

# ఎమ్మెల్యే సామ్యూల్ పై తప్పుడు

# ఆరోపణలు మానుకోవాలి



టైమ్స్ ఆఫ్ వార్త, నాగారం

తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేలు చేస్తున్న అభివృద్ధిని ని చూసి ఓర్వలేక తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని జిల్లా కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రటరీ ఆకుల బుచ్చిబాబు అన్నారు, గురువారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తుంగతుర్తి నియోజకవర్గంలో నిత్యం ప్రజా సమస్యల కొరకు తుంగతుర్తి నియోజకవర్గ అభివృద్ధి కొరకు పాటుపడుతున్న ఎమ్మెల్యే మందుల సామెల్ పై బిఆర్ఎస్ చేస్తున్న అవినీతి ఆరోపణలు మానుకోవాలని అన్నారు,తుంగతుర్తి నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధిని చూసి ఓర్వలేని బిఆర్ఎస్ నాయకులు సోషల్ మీడియాలో పనికిమాలిన పోస్టులను పెట్టిస్తూ ఎమ్మెల్యే ప్రతిష్టను దెబ్బతీయాలని చూస్తున్నారని అలాంటి వారికి త్వరలో జరగబోయే స్థానిక ఎన్నికల్లో తగిన బుద్ధి చెబుతామని హెచ్చరించారు, ఎవరు ఎన్ని ప్రయత్నాలు చేసినా మందుల సామేలు వెనుక తుంగతుర్తి నియోజకవర్గం ప్రజలు ఉన్నారని విషయాన్ని గుర్తుంచుకోవాలన్నారు ఇప్పటికైనా ఇలాంటి అసత్య ఆరోపణలు మానుకోకుంటే ప్రజాక్షేత్రంలో తగిన బుద్ధి చెప్తామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు తుడుసు లింగయ్య జిల్లా నాయకులు పాశం యాదవ రెడ్డి,భయ్యం వెంకన్న మాజీ సింగిల్ విండో చైర్మన్ ముకుంద రెడ్డి,మోహన్ రెడ్డి,వేముల రామ్మూర్తి వెంకట్ బిక్షం జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ఆకుల ప్రతాప్ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు షేక్ వలి జక్కలీ నరేష్ తదితరులు పాల్గొన్నారు

# భారీ ప్రక్షాళన..



విపత్తు నిర్వహణ సంయుక్త కార్యదర్శిగా ఎల్.శివశంకర్‌కు అదనపు బాధ్యతలు, గృహ నిర్మాణశాఖ ప్రత్యేక కార్యదర్శిగా విపి గౌతమ్‌కు అదనపు బాధ్యతలు, సింగరేణి డైరెక్టర్‌గా పొట్రు గౌతమ్, మత్యశాఖ డైరెక్టర్‌గా కె.నిఖిల, పర్యాటక శాఖ ఎండిగా వల్లూరు క్రాంతి, ఆరోగ్యశ్రీ హెల్త్ ట్రస్టు సిఈఓగా పి.ఉదయ్‌కుమార్, టిజిపిఎస్సీ కార్యదర్శిగా ప్రియాంక ఆల, స్కూల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్‌గా నవీన్ నికోలస్, మహిళా, శిశు సంక్షేమ శాఖ డైరెక్టర్‌గా శ్రీజన, పిడి, ఎయిడ్స్ కంట్రోల్ డైరెక్టర్‌గా వాసం వెంకటేశ్వర రెడ్డి, తెలంగాణ మానవహక్కుల కమిషన్ సిఈఓగా నిర్మలా కాంతివెస్లీ, సివిల్ సప్లయ్ ముజుమల్ ఖాన్, సమాచార పౌరసంబంధాల శాఖ కమిషనర్‌గా చెక్క ప్రియాంక, మైనార్టీ వెల్ఫేర్ సెక్రటరీగా షఫీయుల్లా, హెచ్ఎండిఏ అర్బన్ ఫారెస్ట్రీ డైరెక్టర్‌గా (హెచ్ఎండిఏ)కు విఎస్ఎన్‌వి ప్రసాద్ (ఐఎఫ్ఎస్), పరిశ్రమల శాఖ డైరెక్టర్‌గా నిఖిల్ చక్రవర్తి (ఐఏఏ అండ్ ఎస్) రాష్ట్ర ఆయిల్ ఫెడ్ ఎండిగా జె.శంకరయ్య (నాన్ క్యాడర్), ఆయూష్ డైరెక్టర్‌గా పి.శ్రీకాంత్‌బాబు (నాన్ క్యాడర్), టిజిఐఐసి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ పవన్‌కుమార్ (నాన్ క్యాడర్), సిఎం సిపిఆర్ఓగా జి.మల్సూర్ (రిటైర్డ్ గ్రూప్ 1) లను నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.

హైదరాబాద్ కలెక్టర్‌గా దాసరి హరిచందన : హైదరాబాద్ కలెక్టర్‌గా దాసరి హరిచందన, నిజామాబాద్ కలెక్టర్‌గా టి.వినయ్ కృష్ణారెడ్డి, సిద్దిపేట కలెక్టర్‌గా కె.హైమావతి, సంగారెడ్డి కలెక్టర్‌గా పి.ప్రావీణ్య, మేడ్చల్ మల్కాజిగిరి కలెక్టర్‌గా మిక్కిలినేని మను చౌదరి, హన్మకొండ కలెక్టర్‌గా స్నేహ శబరీష్, ఖమ్మం కలెక్టర్‌గా దురిశెట్టి అనుదీప్, కరీంనగర్ అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ, కరీంనగర్ మున్సిపల్ కమిషనర్‌గా ప్రఫుల్ దేశాయ్, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్‌గా చాహాట్ బాజ్‌పేయిలను నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు ఆదేశాలు జారీ చేశారు.

**PRINTED, PUBLISHED & OWNED BY** MANKALA DASU, H.NO, 3-8-289, Road No. 2 SURYODAYA COLONY , LB NAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor MANKALA DASU, RNI NO. **APTEL/2007/22828** CELL: 9705506999